VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు ఒక అణా రిజిష్టరు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: బుధవారం మే 30, 1956 ★ సంచిక 46

ఆంధ్రలో ఆయిదు కొత్త మునిసిపాలిటీలు

కర్నూలు, మే 29

పిఠాపురం, బొబ్బిలి, పామర్రు, నర్సాపురం, ద్రాక్షారామం — ఈ అయిదుచోట్ల కొత్తగా మునిసిపాలిటీలను ఏర్పాటు చేయడంతో ఆంధ్రలోని మునిసిపాలిటీల సంఖ్య 41 కి పెరుగుతుందని మంత్రి బాట్టిన వీ. బి. వాగ్వేశ్వరరావుగారు నేడు తెలిపారు.

ఢిల్లీకి ఉత్తర వియత్నాం రాయబారి పయనం

హనోయ్, మే 9

భారతదేశంలో ఉన్నట్టి ఉత్తర వియత్నాం రాయబారి నిగుయెన్ లువాన్ గుయెన్ లోథార్, తన కుటుంబంతోనూ, పరివారంతోనూ హనోయి నుండి ఢిల్లీకి బయలుదేరారని హనోయి రేడియో తెలియజేసింది.

తుంగభద్ర ఎగువ కాలువ నీటి తగాదాపై ఢిల్లీలో సంప్రతింపులు

ప్రణాళికా సంఘం అధ్వర్యాన ఆంధ్ర, మైసూరు చీఫ్ ఇంజనీర్ల సమావేశం

ఆ తర్వాత మంత్రుల స్థాయిలో సంభాషణలు జరుగగలవని సంజీవరెడ్డిగారి వెల్లడి

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మే 29

తుంగభద్ర ఎగువ కాలువ నీటి వంపిణీ విషయంలో ఆంధ్ర – మైసూరు ప్రభుత్వాలకు గల తగాదాను గురించి ప్రణాళికా సంఘ ప్రతినిధులూ ఆంధ్ర- మైసూరు రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లూ నేడో రేపో సమావేశమై చర్చించగలరని ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు పత్రికలవారికి తెలియపరిచారు.

ఈ సమావేశాన్ని ప్రణాళికా మంత్రివర్గానికి తెలియపరచగలరనీ సంఘంవారేఏర్పాటుచేశారనీ, ఆంధ్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకట కృష్ణ అయ్యరుగారు మద్రాసునుంచి ఈపాటికి ఢిల్లీ వెళ్ళి వుంటారనికూడా ఆయన చెప్పారు.

ఈ చర్చల అనంతరం ఆంధ్ర మైసూరు మంత్రివర్గ స్థాయిలో చర్చలు జరుగుతాయనీ వీటిని కూడా ప్రణాళికా సంఘంవారే ఏర్పాటు చేస్తారనీ ఆయన చెప్పారు. ఆతర్వాత ఈ సమస్యపై కేంద్రం తుది నిర్ణయం చేస్తుందన్నారు.

రాష్ట్రాల బిల్లు చట్టరూపం ధరించడానికి పూర్వమే ఈ తగాదా పరిష్కారం కావాలని ఆంధ్ర ప్రభుత్వం ఆతురపడుతున్నట్లు సంజీవరెడ్డిగారు చెప్పారు.

తుంగభద్ర ఎగువకాలువ విషయంలో ఆంధ్రప్రభుత్వం పంపిన ప్లానూ అంచనాలూ ప్రణాళికా సంఘంవారు ఆమోదించారని ఆయన చెప్పారు. ఎగువ కాలువనీరును ఆంధ్ర ప్రభుత్వానికి 80 వంతులూ మైసూరు ప్రభుత్వానికి 20 వంతులూ పంచాలన్న విషయాన్నికూడా ప్రణాళికా సంఘంవారు ఆమోదించారు. కాని మైసూరు ప్రభుత్వం మాత్రం తమకు కాలవనీటిలో సగభాగం కావాలని వాదిస్తోందన్నారు. ఆంధ్రప్రభుత్వం తయారుచేసిన ప్లానును కూడా మైసూరు ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు.

ఇప్పుడు ఢిల్లీలో జరిగే సమావేశంలో ఆంధ్ర మైసూరు చీఫ్ ఇంజనీర్లు కాలవ సాంకేతిక వివరాలను తెలియపరుస్తారన్నారు.

తుంగభద్ర ఎగువకాలువనీరు పారే ప్రాంతంలో పెన్నానది నీరు ఎంత వరకు అందుతుంది అన్న విషయంలో ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలకు అభిప్రాయ భేదాలున్నాయని ఆయన చెప్పారు. ఈ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం కట్టిన అంచనాలను మైసూరు ప్రభుత్వం అంగీకరించలేదన్నారు.

పదిరోజులపాటు మంత్రివర్గ సమావేశం

ఆంధ్ర మంత్రివర్గం జూన్ 7 వ తేదీనుంచి వరుసగా పదిరోజులపాటు సమావేశం జరుపుతుందని సంజీవరెడ్డిగారు పత్రికలవారికి తెలియపరిచారు ఆంధ్రప్రదేశ్ నిర్మాణ సమస్యలను గురించి అంటే సిబ్బందికి కార్యాలయాలకు భవనాలూ ఆస్తి అప్పుల పంపిణీ మద్రాసులో గల ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాల తరలింపూ భూసంస్కరణలూ మున్నగు సమస్యలను గురించి ఆ సమావేశాల్లో చర్చలు జరగగలవనీ ఆయన చెప్పారు

బుడమేరు సమస్య గవర్నరు పరిశీలన

బుడమేరు రిజర్వాయరు సమస్యను గవర్నరు పరిశీలనకు పంపామనీ, ఆయన తన అభిప్రాయాన్ని త్వరలో నే సమర్పించగలరని ఆశిస్తున్నామనీ అన్నారు. తనకి కొని వంశధార ప్రాజెక్టును గురించి చర్చలు జరపగలమని ఆశాభావం వెలిబుచ్చారు.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టులాగే ఈ ప్రాజెక్టును కూడా పూర్తిగా ఆంధ్ర ప్రభుత్వమే నిర్వహించాలని ఉభయ రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లూ ఒక సంయుక్త నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికను ఇప్పుడు ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి.

సీలేరు పథకం

సీలేరువద్ద ప్రస్తుతానికి ఒక పవర్ స్టేషన్‌ను నిర్మించబలపట్టిసహాయంతో 40 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేస్తుందని ఆయన చెప్పారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో రెండేళ్ళ తర్వాత మనకు విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడుతుందనీ అందుకని ఆకొరతను భర్తీచేయడానికి తాత్కాలికంగా ఈ పథకాన్ని వేశామనీ ఆయన చెప్పారు.

సీలేరు ప్రాజెక్టు ఆంధ్రలోని ప్రాజెక్టులన్నింటికన్నా ఉత్తమమైనదన్నారు. ఇది పూర్తి అయినవాడు రెండులక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి పుడుతుందని నిపుణులు అంచనా వేశారు. అయితే ఈ ప్రాజెక్టు మూడవ ప్రణాళికనాటికి కాని పూర్తి కాదని అని ఆయన చెప్పారు.

ఆంధ్రరాష్ట్రతృతీయ ఫలపుష్ప ప్రదర్శనం

ఆంధ్రగవర్నరుచే ప్రారంభం

విశాఖపట్నం, మే 28

ఆంధ్రదేశం అంతటా పళ్ళతోటల పెంపకం చాలాప్రధానమనీ, అయినా ఆంధ్రలో తోటల పెంపకం సౌకర్యాలు తక్కువగా వున్నాయనీ, కేంద్ర ప్రభుత్వం విరాళాలూ, అప్పులూ ద్వారా సహాయం చెయ్యాలనీ నేడు ఆంధ్ర గవర్నరు శ్రీ సి. ఎం. త్రివేదీ అన్నారు.

నేడక్కడ మూడవ ఆంధ్రరాష్ట్ర ఫలపుష్ప ప్రదర్శనాన్ని తెరుస్తూ శ్రీ త్రివేదీ ఆంధ్రలో రెండు లక్షల ముప్ఫయి మూడు నేల రెండు వందల ఏభయ్యొక్క ఎకరాలలో పండ్లతోట లున్నాయనీ, మొత్తం 9 లక్షల టన్నుల పళ్లు ఏటా తయారవుతున్నాయనీ, వానిలో 2 లక్షల టన్నులు ఎగుమతి అవుతున్నాయనీ అన్నారు.

ఫలపుష్ప ప్రదర్శనకు కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్‌జైన్ అధ్యక్షత వహించారు. ప్రజలను నష్టపరచి ఆహారపదార్థాలను దొంగతనంగా నిలవచేసి, అధికలాభాల సంపాదించేవారిని కేంద్ర ప్రభుత్వం అణిచేస్తుందని ఆయన తమ వుపన్యాసంలో అన్నారు.

రాష్ట్రాల కమిషన్ నివేదిక కనుగుణ్యంగా పంజాబు సమస్యను పరిష్కరించడానికి మహాపంజాబు సమితి, అకాలీదళాలను కేంద్ర ప్రభుత్వం పిలిచి రాండు రోజుల్లో సభ జరపాలని జనసంఘ మాజీ నాయకుడు ప్రేమనాథ్ డోగ్రా అన్నారు.

వినోబాతో ధేబర్

సర్వోదయపురం, మే 29

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్, కార్యదర్శి శ్రీమన్నారాయణగార్లు నేడుదయం ఆచార్య వినోబాభావేను కలుసుకొన్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తయారు చేస్తున్న తీర్మానాలనుగురించి వారు శ్రీ వినోబాజీకి తెలియపరచారని తెలుస్తోంది.

మహాపంజాబ్ మహాసభ ముగింపు

జలంధర్, మే 28

మహాపంజాబ్ మహాసభ ఇక్కడ నిన్నరాత్రితో ముగిసింది. ఇండియా ప్రభుత్వం జూన్ 17 నాటికి తమ కోరికలకు సరియైన సమాధానం ఇవ్వకపోతే అవసరం అనుకొన్న కార్యక్రమం నిర్ణయించి అమలుజరిపే అధికారం ఇస్తూ పోరాటసంఘాన్ని మహాసభలో ఏర్పాటుచేశారు.

అంబాలా సమీపంలో పోలీసు కాల్పులు: అరుగురి మరణం

అంబాలా, మే 29

అంబాలాకు 35 మైళ్ళ దూరంలో ఉన్న కాల్కాలోని రైల్వే వర్క్‌షాప్ వద్ద ప్రదర్శనులపై పోలీసులు ఈవేళ ఉదయం తుపాకులు కాల్చారు. అరుగురు కార్మికులు చనిపోయారు. నలుగురికి గాయాలు తగిలాయి. పోలీసు ఉన్నతోద్యోగులు, అదనపు పోలీసు దళాలతో కాల్కా వెళ్లారు.

అల్జీరియాపై ఫ్రెంచి యుద్ధప్రయత్నాలకు ఫ్రాన్స్‌లో ప్రతిఘటన

దేశమంతటా ప్రజల ప్రదర్శనాలు, రిజర్వు సైనికుల రైళ్లకు అవరోధాలు

పెయింట్ నజైర్, మే 28

అల్జీరియాకు అదనపు సేనలను పంపదలచుకున్న ఫ్రెంచి ప్రభుత్వ చర్యలను ఫ్రాన్సుఅంతటా ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. రిజర్వు సైనికులను పంపడానికి ప్రయత్నించిన ప్రతిచోటా ప్రజలు-ముఖ్యంగా కార్మికులు, వామపక్షాల వారూ పెద్ద పెద్ద ప్రదర్శనలుచేసి, రైళ్లకు అడ్డంపడ్డారు.

పడమటి ఫ్రాన్స్‌లోని పెయింట్ నజైర్‌లో రెండు వందలమంది రిజర్వు సైనికులతో బయలు దేరవున్న రైలుని వేలకొలది ప్రజలు ఆపివేశారు. వేయిమంది పోలీసులు ఈ ప్రజలపై దాడి చేశారు.

పోలీసులతో రెండుగంటలసేపు ఘర్షణలు జరిగినతరువాత ప్రజలు రిజర్వుసైనికులను విడిపించుకొని వెళ్లిపోయారు. ఆ సైనికులను వారి వారి ఇళ్ళకు చేర్చారు. ఈ రిజర్వు సైనికులందరూ వాంటిస్ కేంద్రంలో సమీకృతులయి, అక్కడనుండి అల్జీర్స్ యుద్ధరంగానికి బయలుదేరవలసిఉంది. కాని, ఆ సైనికులు లేకుండానే పెయింట్ నజైర్‌నుండి రైలు వాంటిస్ వెళ్ళిపోవలసివచ్చింది.

పెయింట్ నజైర్‌లో పోలీసులకు ప్రజలకు జరిగిన సంఘర్షణల్లో ఎవరికీ పెద్ద దెబ్బలు తగులలేదట.

పెయింట్ నజైర్‌లో ఈ ప్రదర్శనలు జరగడానికి ముందు రెండు బహిరంగసభలు జరిగాయి. ఒకటి కమ్యూనిస్టుల నాయకత్వాన ఉన్న కార్మిక సంఘ సమాఖ్యశాఖ అయిన భవన నిర్మాణ, లోహ పరిశ్రమ కార్మిక సంఘం జరిపినది. రెండవది 'అల్జీరియా శాంతి సంఘం' వారు జరిపినది. ఫ్రెంచిప్రభుత్వం అల్జీరియా ప్రజలపై జరుపుతున్న యుద్ధాన్ని ఈ రెండు సభల్లోనూ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ యుద్ధ సన్నాహాలను ప్రజలు నిరోధించాలని ఉద్బోధించారు.

ఈ రెండు సభలూ ఒకేసారి జరిగాయి. తరవాతి రెండుసభలవారూ ఏకమై పెద్ద ఊరేగింపుగా రైల్వే స్టేషన్ మీదికి వెళ్లి అక్కడ వున్న రిజర్వుసైనికులను కెళ్కి తెచ్చేశారు.

ఫ్రాన్సు దేశమంతటా, ఆ నేడు రైల్వే స్టేషన్లలో ఇదే విధంగా ప్రదర్శనాలు జరుగుతున్నట్లు వార్తలువస్తున్నాయి. తూర్పు ఫ్రాన్సులోని పెయింట్ నెర్వాయిపద్ద వందమంది ప్రదర్శకులు రిజర్వు సైనికులతో ఉన్న రైలుకి అడ్డంతగిలారు. అదే ప్రాంతంలో మరొకచోట రిజర్వు సైనికులతో రైలు బయలుదేరబోతూందని తెలిసి, రైలుమార్గాన్ని రాళ్లు పేర్చారు.

సైనికుల రిక్రూట్ మెంట్

న్యూఢిల్లీ, మే 29

కనీసం వైద్యాలలో తగినంతమంది జనం చేరవుండని ప్రాంతాలనుంచి సైనికుల్ని చేర్చుకోవటంకు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వము రిక్రూటింగ్ వుద్యోగులకు ఆదేశించినదని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ సర్దార్ సుర్జీత్ సింగ్ మజీఠియా లోక్ సభలో నేడు వెల్లడించారు.

ఈ ఆదేశాలివ్వబడినాక మద్రాసు రాష్ట్రంలో నూటికి కన్నవారుతుంటే హెచ్చుమంది వైద్యాలలో చేరడ జరిగిందన్నారు.

ప్రాంతీయత్వం వచ్చాక దక్షిణ భారతదేశంనుంచి కమీషన్డ్ వుద్యోగాలకు జవాన్లని చేర్చుకోడం తగ్గిందా అని శ్రీ వేలాయుధన్ ప్రశ్నించారు.

అటువంటిదేమీ లేదని వుడదనీ, అభ్యర్థులను అన్నితలకు పట్టి మాత్రమే చేర్చుకొంటున్నారనీ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ సర్దార్ సుర్జీత్ సింగ్ సమాధానం ఇచ్చారు.

రాజోలిబండ ప్రాజెక్టు స్థలం

సందర్శనానికి సంజీవరెడ్డిగారి నిశ్చయం

కర్నూలు, మే 29

తాను బొంబాయి నుంచి తిరిగివచ్చేటప్పుడు రాయచూరు జిల్లాలోని రాజోలిబండ డాం స్థలాన్ని చూడ నుంకిల్పించినట్లు సంజీవరెడ్డిగారు చెప్పారు.

గద్వాల, అలంపురం తాలూకాలలో 80 వేల ఎకరాలకు రాజోలిబండ ప్రాజెక్టు ద్వారా నీరు లభించవలదన్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణము తర్వాత ఈ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రానికి వస్తుందన్నారు.

కాగా ప్రాజెక్టు హెడ్‌వర్కు నిర్మాణస్థలంమాత్రం మైసూరులో చేరుతుందన్నారు. హెడ్‌వర్కు ప్రాంతం 18 గ్రామాల మేర వుంటుందనీ, ఇందులో ఒకటి రెండు తప్ప మిగతవన్నీ అప్పం తెలుగు గ్రామాలనీ ఆయనచెప్పారు. అందుకని వాటిని ఆంధ్రలో చేర్చడంవల్ల అంతర రాష్ట్రీయ తగాదాలు పుట్టవనీ, ఈ విషయంలో హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ప్రయత్నాలు చేస్తున్నారనీ ఆయన చెప్పారు.

ఇటలీ దేశమంతటా మునిసిపల్ ఎన్నికలు

మితవాద, వామపక్షాల బలాబలాలకు గీటురాయి

రోమ్, మే 28

ఇటలీ దేశమంతటా నిన్న మునిసిపల్ ఎన్నికలు ప్రారంభమయాయి. ఓటర్లలో ఆరవ సంఖ్యాకులు ఓటింగులో పాల్గొన్నారని అధికారులు తెలిపారు. 1,32,000 స్థానాలకు 3,13,601 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

మొత్తం 7,943 పట్టణాలు, గ్రామాల్లో ఈ ఎన్నికలు జరుగాయి. వీటిలో పరిపాలనాధికారం మితవాద, వామపక్షాల్లో దేనికి సంక్రమిస్తుందో నేది ఈ ఎన్నికల్లో తేలబోతూంది. అందువల్ల సూర్పు, పశ్చిమరాజ్యాల వారందరూ వీటిని అత్యంత శ్రద్ధతో గమనిస్తున్నారు.

ప్రస్తుతంప్రభుత్వాధికారంలోఉన్న క్రిస్టియన్ డెమాక్రటిక్ పార్టీ, దానికి మద్దతుఇస్తున్న ఇతర మితవాదపార్టీలూ ఇంచరలో జరిగిన ఎన్నికల్లోనే బాగా నష్టపడ్డాయి. ఈఎన్నికల్లో అవిఇంకా జవ్వతినడమూ, వామపక్షాల బలం మరింతపెరగడం సంభవమని అనుకుంటున్నారు.

గ్రీకువిదేశాంగమంత్రి రాజీనామా

సైప్రస్‌పట్ల బ్రిటిష్ వైఖరి ఫలితం

ఏథెన్స్, మే 28

సైప్రస్ సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వం విషయంలో తగినంత కఠినంగా లేదన్న నిమిత్తము గురిఅయిన గ్రీకు విదేశాంగమంత్రి సైప్రోస్ ఫౌలోకోస్ తన పదవికి రాజీనామా ఇచ్చారు. వ్యవసాయశాఖ మంత్రిగా ఉండిన ఇవాన్ జిలాస్ అనెరోఫ్ ఇప్పుడు విదేశాంగ మంత్రిగా నియమితులయారు. గతంలో బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన లిఖితులను ఈ అనెరోఫ్, సైప్రస్ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వవైఖరికి నిరసనగా ఇటీవల విస్మరించారు.

సైప్రస్ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వ వైఖరికి నిరసనగానూ, గ్రీకు పట్ల మంత్రివర్గాల్లో పోరు కారణంగానే తాను తన పదవికి రాజీనామా యిచ్చానని ఫౌలోకోస్ కూడా అంటున్నారు.

పట్లు, బియ్యంపై కొనుగోలు పన్ను కాపీకి మించడం సబబుకాదు

ఆంధ్ర ప్రభుత్వానికి కేంద్రం తెలియచేసినట్లు గోపాలరెడ్డిగారి వెల్లడి

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మే 29

ఆంధ్ర ప్రభుత్వం కొనుగోలు పన్ను బిల్లులో వట్లనూ, బియ్యానికీ అర్ధశాతం చొప్పున కొనుగోలు పన్ను విధించడం బాగులేదనీ వాటికి కాని మాత్రమే పన్ను విధించడం సబబనీ కేంద్రదేశీయ వ్యవహారాలశాఖవారు సూచించినట్లు ఆంధ్ర ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డిగారు మద్రాసు నుంచి నేడే ఇక్కడకు తిరిగివచ్చారు.

ఆంధ్రప్రభుత్వం కొనుగోలు పన్నును ఒకే ఒక పర్యాయం (సింగిల్ పాయింటు) విధిస్తూంటానికి అర్థశాతం పన్నుకు అనుమతించవలసిందని తాము కేంద్రానికి రాసినట్లు ఆయన చెప్పారు.

ప్రాథమికోపాధ్యాయుల జీతాల సమస్య

ప్రాథమికోపాధ్యాయుల జీతాలను పెంచడానికి అనుగుణంగా ఆంధ్ర ఖర్చులో సగం భరిస్తామని కేంద్రం చెప్పిందనీ, ఈ సహాయం ఎంతకాలం వుంటుందో తెలియపరచ వలసిందిగా తాము కేంద్రాన్ని కోరామనీ ఆయన చెప్పారు. కేంద్రం ఈ సహాయాన్ని మూడేళ్ళపాటే చేస్తుందనీ, ఆ తర్వాత సహాయం చేయడం అన్నారు. అనటి లోటుబడ్జెటు వున్న మనకు ఈ అదనపు భారాన్ని భరించే స్తోమత లేదన్నారు. అందుకని ప్రాథమికోపాధ్యాయుల జీతాలను పెంచడం ఆంధ్రప్రభుత్వానికి సాధ్యంకాదని ఆయన తిరిగి చెప్పారు.

భూమి సంస్కరణలను గురించి విలేఖరులు ఆయనను ప్రశ్నించగా ఆయన చాలా చిరాకు చూపించారు.

"ఈ చర్చల్లోకి నన్ను దింపవద్దండి. నాకు ఈ విషయంలో ఏమీ అభిప్రాయంలేదు. దీనిపై మంత్రివర్గం ఒక నిర్ణయం చేయాలి. అలాంటి నిర్ణయం జరిగినవాడు మీకు తెలియపరుస్తాం" అని ఆయన అన్నారు.

ఆంధ్ర మద్రాసు సరిహద్దు

ఆంధ్ర మద్రాసు సరిహద్దు తగాదాల పరిష్కారం సాధ్యంకాకపోతే ఉభయుల అంగీకారానికి పాత్రుడైన ఒక పరిష్కర్తను సంపాదించడంలో కష్టం ఏమీలేదని గోపాలరెడ్డిగారన్నారు.

సరిహద్దు తగాదాలను గురించి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజుతో చర్చ జరపారు గోపాలరెడ్డిగారు. ఉభయత్రా సౌహార్దం కావలసినంత వుందనీ, అందుకని ఈ తగాదా పరిష్కారం సాధ్యమేనని ఆయన అన్నారు.

బొంబాయిలో నిషేధాజ్ఞలు రద్దు

బొంబాయి, మే 29

జనవరి నెల నుంచి బొంబాయిలో అమలు జరుగుతున్న నిషేధాజ్ఞలురద్దు అయినాయి.

ఆ ఆజ్ఞలు లేపటితో అఖరవుపాయనీ, వాని నింకా కొనసాగించ వలసిందిగా పోలీసులు అడగ తలపెట్టలేదనీ తెలుసింది.

త్వరలోనే భారతదేశానికి ఆయుధ స్వయం సమృద్ధి

లోక్ సభలో రక్షణ శాఖా మంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 29

భారతదేశం తనకు కావలసిన ఆయుధాల్ని స్వయంగా తయారుచేసుకోగలిగేటట్లు చేయడానికై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొంటుందని నేడు లోక్ సభలో రక్షణశాఖా మంత్రి శ్రీ కె. సి. కట్టూ అన్నారు.

అన్ని దేశాల్లాగా ఒక్క ఏడాదిలో చేసుకోగలిగడం సాధ్యంకాదని శ్రీ కట్టూ సర్దార్ ఇక్బాల్ సింగుకు సమాధానం ఇచ్చారు.

ఈ మధ్యను అమ్మోనియా బాటన్ ఇండియా వచ్చిన తర్వాత, ఆయా రాష్ట్రాలితంగా కొన్నిచోట్ల యాసాయం విలువచేసే ఆయుధాల కోసం ఇన్క్వయరీలు వచ్చినట్లు తేలా రాయని, ఇతరదేశాలు ఎలా అనుకూలమైన పద్ధతిలో ఆయుధాలు సప్లయి చేయడానికి సంసిద్ధత తెలిపినా నిరాకరించడం జరిగిందాయని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

ప్రజా ప్రయోజనాన్ని ఈ సమాధానం బట్టుట పెట్టారాని రక్షణశాఖా ఉపమంత్రి శ్రీ సర్దార్ సుర్జీత్ సింగ్ మజీఠియా సమాధానం ఇచ్చారు.

WEEKLY MARKET REPORT

A valuable guide to Investors and all those who are interested in Shares, Cotton, Bullion and Seeds markets. Published every Saturday evening. Contains latest information. Subscription Rs. 10/- per year.

Specimen copy sent free on request:—

SUKHDAYAL RAJKUMAR (PRIVATE) LTD.
Investment Advisers
P.O. Box 67 Bombay 1.

1956 మే 30 బుధవారం
దుర్ముఖినామ సంవత్సరం
వైశాఖ బహుళ 7
పంచమి ఉ. 7-52
శ్రవణం రా. 1-46

విశాలాంధ్ర

బుధవారం 30-5-56

ఫ్రెంచి స్థావరాల విలీనం

భారతదేశంలో ఫ్రెంచి స్థావరాలుగా దిగబడివున్న పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాంలమీద నిన్నటినుంచీ ఫ్రెంచి ఆధిపత్యం అంతరై, భారత ప్రభుత్వానికి సంపూర్ణాధికారం సంక్రమిస్తున్నది.

ఈ మార్పిడికి సూత్రప్రాయంగా ఫ్రెంచి ప్రభుత్వం 19 మాసాల క్రితమే ఒప్పుకున్నా, నిన్న ఉభయ ప్రభుత్వాలూ ఒడంబడికమీద సంతకాలు చేసుకున్నాయి. కాగా ఉభయ దేశాల్లోని పార్లమెంటులూ అంగీకరించటంతో, అది చట్టబద్ధమౌతుంది.

ఫ్రెంచి సామ్రాజ్యం నుండి యీ స్థావరాలను విముక్తి గావించి, భారతదేశంలో లీనం జేయించడానికి అక్కడి ప్రజలు, భారతీయులూ వీరోచితమైన విముక్తి పోరాటం సాగించారు. ఆ పోరాటం సిద్ధించి, ప్రజల త్యాగాలు ఫలించి; అవి మాతృదేశంలో సంపూర్ణంగా లీనమవడం ఎంతైన సంతోషకరం.

ప్రజాభిప్రాయాన్నీ, ఆందోళననూ గమనించి, ఫ్రెంచిప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వీటిని విలీనం చేయించటంలో భారత ప్రభుత్వం సాగించిన కృషి కూడా ప్రశంసనీయం.

ఎలాగైతేనేం! దీంతో భారతదేశంలో ఫ్రెంచి సామ్రాజ్యపాలన పూర్తిగా విరగడై పోతున్నది.

కాగా, వచ్చే జనరల్ ఎన్నికల్లో యీ ప్రాంతాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యముంటుందా? లేదా? రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగినప్పుడు యివి ఆయాభాషా ప్రాంతాల్లో భాగంగా చేర్చబడతవా? లేదా? అనే ప్రశ్నలు మాత్రం ఉదయిస్తున్నాయి. ఇదే విషయాన్ని లోక్‌సభలో ప్రశ్నించి నప్పుడు, ప్రధాని నెహ్రూ, "పరిశీలించవలసి వుంటుంది"ని మాత్రమే జవాబివ్వడంతో కాస్త సందిగ్ధస్థితి ఏర్పడుతున్నది.

అట్టి సందేహానికి తావివ్వకుండా పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలను తమిళనాడులోను, మాహేను కేరళలోనూ; యానాను ఆంధ్రలోనూ చేర్చి, రానున్న ఎన్నికల్లో వాటికి కూడా ప్రాతినిధ్యం కల్పించడం సరైన పద్ధతి.

అందుకవసరమైన నిర్ణయం తీసుకుని, భారతదేశంలో ఇంకనూ సామ్రాజ్యావశేషాలుగా దిగబడివున్న పోర్చుగీసు స్థావరాలను కూడా సత్వరం విముక్తి గావించటానికి భారత ప్రభుత్వం కృషి చేయవలసి వుంటుంది.

సామ్రాజ్యవాదులకు స్థావరమై భారతదేశానికి పక్కలో బల్లెంలావున్న గోవాను విముక్తిచేయనంతకాలం భారత స్వాతంత్ర్యానికి సంపూర్ణమైన భద్రత ఏర్పడటం అసాధ్యం.

ఇప్పటికే గోవా, ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులకు సైనిక కేంద్రంగా తయారైంది. గోవాలో బుడత కీచులు క్రౌర్యం మితిమీరింది. స్వాతంత్ర్య పిపాసులైన ప్రజలు, దేశభక్తులు అనేక దారుణాలకు గురికావలసి వస్తున్నది.

తక్షణం గోవాను కూడా విముక్తిచేసి, భారత స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంచేయడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఆశిస్తున్నాం.

ఉరుములు-మెరుపులు

"ఎం. ఆర్. రాధ అనే ద్రవిడ మున్నేత్ర కజగం నాట్యప్రధానాన్ని 'దేవాసుర పోరాటం' నాటకం ప్రదర్శనాన్ని తిరుచిరాపల్లి మిలిటరీ మ్యాజిస్ట్రేట్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 సెక్షన్ క్రింద నిషేధించాడు."

—ఒక వార్త

పూర్వం పురాణాల్లో ద్రవిడులను రాక్షసులుగా అభివర్ణించినట్లు చిత్రించారు. ద్రవిడ కజగం కార్యకర్తలు యీపుడు ఆర్యులను రాక్షసులుగా యీపుడు చిత్రిస్తున్నారు. ఈ 'దేవ-అసుర పోరాటాన్ని' చిత్రించే నాటకాన్ని నిషేధించేయడం బ్రిటిషు రాక్షసులు భారత ప్రజలపై ప్రయోగించిన ఆయుధాలలో ఒకటైన 144 సెక్షన్ మ్యాజిస్ట్రేటువారు ప్రయోగించారు. ఎవరు దేవతలో ఎవరు రాక్షసులో ఎవరు చెప్పగలరు?

♦ ♦ ♦

"భాషాపరాష్ట్రాలను కోరడంలో తప్పేమీలేదు. తమ భాషలో పరిపాలన జరగాలనే ప్రజలకోర్కె న్యాయమైనదే. ఇతర భాషలుమాటాడే అల్పసంఖ్యాకులను బాధించే భాషాసురహంకారం మాత్రం పనికిరాదు".

—సర్వోదయపురంలో వినోబాజీ

అలాంటి అసమాన పరులను నిరసించవలసిందే. అదేవిధంగా భాషా రాష్ట్రాలను కోరడమే మహాపాపమని బురవాంకారులనుకూడ నిరసించవలసి వుంటుంది.

♦ ♦ ♦

"చిత్తశుద్ధి"ని సాధించేటందుకు శ్రీ వినోబా మూడురోజుల ఉపవాసం చేయబోతున్నారు".

—ఒక వార్త

అన్యాక్రాంతభూములను, ఊసరక్షేత్రాలను యిచ్చి, భూదానయజ్ఞంలో తామూ పుణ్యం సంపాదించామనుకుంటున్న పాపాత్ములకు చిత్తశుద్ధి కలిగించడానికి వినోబాజీ ఏమి ప్రాయశ్చిత్తం చేస్తారు?

♦ ♦

"దేశంలో జరిగే చిన్న అల్లరిని కూడా పోలీసు కాల్పులతోనూ, హింసాకాండతోనూ అణచివేయడం విచారకరం"

— వినోబాజీ

పాలకవర్గంలో వుండేవారి కళ్లకు ప్రజానీకం చేసే ప్రతి ఆందోళనా పెద్ద అల్లరిగా కన్పించి, తాము చేసే అక్రమాలలోని అన్యాయం ఏమాత్రం కన్పించదు స్వామీ!

♦ ♦ ♦

"భారతదేశానికి ఫ్రెంచి స్థావరాలపట్ల పోర్చుగల్‌కు ఆదర్శంగా వుండాలి."

— శ్రీ నెహ్రూ

కళ్లు మూసుకుపోయిన సామ్రాజ్యవాద నిరంకుశశాసకులను ఆదర్శాలు ఆకర్షించవు పండిట్ జీ. చెవిటివాని ముందు శంఖపూరి ఫాయిదా ఏమిటి?

♦ ♦ ♦

అమెరికా పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభ విదేశాంగ కమిటీ యింతవరకు బ్రిటను, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ వగైరా యూరపు దేశాలకు యిస్తున్న ఆయుధాలను నిలుపుజేసి, పాకిస్తాన్, టర్కీయా, ఫార్మోజా, తాయిలాండ్, టర్కీలాంటి దేశాలకు మరల్చాలని తమ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

— ఒక వార్త.

అమెరికా యుద్ధవిమానాలు యూరపుదేశాలను యింతవరకు ఉద్ధరించాయి: ఆసియాదేశాలను ఉద్ధరించబోతున్నాయి. అవకి ప్రజలు ఏవగించినట్లే ఇటికి ప్రజలూ ఏవగించుతారు. యూరపులోపాగినమూన్నాళ్ళ ముచ్చటైనా ఆశియాలో అసలే సాగదు.

ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ జూన్ 2వ తేదీన లండన్ వెళ్ళేటప్పుడు దారిలో లక్ష ప్రధానిని కలుసుకుంటారు.

అమెరికన్ సామ్రాజ్యవాదులకు సైనిక కేంద్రంగా తయారైంది. గోవాలో బుడత కీచుల క్రౌర్యం మితిమీరింది. స్వాతంత్ర్య పిపాసులైన ప్రజలు, దేశభక్తులు అనేక దారుణాలకు గురికావలసి వస్తున్నది.

తక్షణం గోవాను కూడా విముక్తిచేసి, భారత స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంచేయడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఆశిస్తున్నాం.

చరిత్రాత్మకమైన విమాన ప్రదర్శనం

జూరిక్‌లో తూర్పు, పశ్చిమ రాజ్యాలురచిన పార్లాన్నపైనం

జూరిక్, మే 28

స్విట్జర్లాండులోని జూరిక్‌లో ప్రపంచ రాజ్యాల విమాన ప్రదర్శనం అట్టహాసంగా జరిగింది. పశ్చిమ రాజ్యాలతోపాటు సోవియట్, జర్మన్ సేకియాలు కూడా ఈ ప్రదర్శనంలో పాల్గొన్నాయి.

ఈ విధంగా తూర్పుపశ్చిమదేశాలు కలిసి విమాన ప్రదర్శనలో పాల్గొనడం ఇదే మొట్టమొదటిసారి. ఇది చరిత్రాత్మకమైన ఘటన అనీ, దీనిని ఏర్పాటుచేసిన స్విట్జర్లాండుప్రభుత్వం ఎంతైనా అభినందనీయమనీ రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

సరికొత్త నమూనా సోవియట్ జెట్ విమానం టి.యు 104 ఈ ప్రదర్శనంలో పాల్గొంటోంది. అది గంటకు 550 మైళ్ళ వేగంతో ఎగిరింది.

శబ్దవేగం కన్న ఎక్కువ వేగంగా ఎగురగల ఒక కొత్త బాంబర్ విమానాలను అమెరికా ప్రదర్శించింది.

ఆంధ్ర శాంతి సమితి సదస్సు

జూన్ 2వ తేదీ విజయవాడకు

శ్రీ రమేశ్‌చంద్ర రాక

విజయవాడ, మే 29

నిరాయుధీకరణ ఉద్యమాన్ని పటిష్టం చేయడానికై ఆంధ్రశాంతి సమితి సదస్సు జూన్ 2, 3 తేదీలలో విజయవాడ రామమోహన్ లైబ్రరీ హాలులో జరుగుతుంది. అఖిలభారత శాంతి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్‌చంద్ర సదస్సుకు హాజరవుతారు.

కార్యక్రమం: జూన్ 2వ తేదీ సాయంకాలం 5 గంటలకు ఆంధ్ర శాంతిసమితి కార్యాలయంలో శాంతి సమితి విస్తృతసమావేశం; 6 గంటలకు హనుమంతరావు గ్రంథాలయంలో అజంతా, కాళిదాసు ఉత్సవాలపై ఆంధ్ర సంస్కృతిదేవేత్తల సమావేశం; జూన్ 3వ తేదీ ఉదయం 9 మొదలు 12 గంటలవరకు, సాయంత్రం 6 మొదలు రాత్రి 8 గంటలవరకు రామమోహన్ లైబ్రరీహాలులో నిరాయుధీకరణ ఉద్యమసదస్సు.

ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో తనతో కలిసి చదువుకున్న ఆంధ్రుణ్ని ఈనెల లంకకువస్తే తాను చాలసంతోషిస్తానని లంక ప్రధాని బండారునాయకే అన్నారు.

రాష్ట్రంలో రెండు ప్రదేశ్ కాంగ్రెసులు ప్రభుత్వ బలహీనతకు కారణం

హైద్రాబాద్ కాంగ్రెసు కార్యకర్తల మెమొరాండం

హైద్రాబాద్, మే 28

ఒకే రాష్ట్రానికి ఒకే ప్రదేశ్ కాంగ్రెస్ వుండాలిగాని, రెండు వుండరాదని హైద్రాబాద్ నుంచి నూరు మందికిపైగా సుప్రసిద్ధ కాంగ్రెసు కార్యకర్తలు సంతకాలు పెట్టిన మెమొరాండం అఖిలభారత కాంగ్రెసు కమిటీ అధ్యక్షునికి పంపబడింది.

"ఒకే రాష్ట్రంలో రెండు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు గనక వుంటే ప్రభుత్వాన్ని అటూ ఇటూ గుంజి, స్థిరత్వం అనేది లేకుండాచేస్తారు" అని ఆ మెమొరాండంలో తెలిపారు.

1957 లో ఒక్క తెలంగాణాలోనే ఎన్నికలు జరపాలని రాష్ట్రాల పునర్నిర్మాణబిల్లులో నిర్దేశించారనీ, ఆ ఎన్నికలకు మిగిలిన పార్టీలు రాష్ట్రస్థాయిలో తయారవుతూంటే కాంగ్రెసు తెలంగాణా బిల్లులకు మాత్రమే పరిమితం అయితయాయ అవుతా మనడం నష్టదాయకమనీ అన్నారు. కనక రాష్ట్ర పునర్నిర్మాణానంతరం కొందరు కోరుతున్నట్లు తెలంగాణాను వేరే ప్రదేశ్ కాంగ్రెస్ వుండక ఆంధ్రరాష్ట్రానికంతకూ ఒకే ప్రదేశ్ కాంగ్రెస్ వుండడం న్యాయమనీ ఆ మెమొరాండంలో తెలిపారు. ఈ తమ అభిప్రాయాన్ని వర్కింగ్ కమిటీ ముందు పెట్టదలచిందిగా వారు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్‌ను కోరుతూ ఒక లేఖ వ్రాశారు.

దానంచేసిన భూముల సాగు

ఒరిస్సా ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వం ప్రశ్నలు

మద్రాసు, మే 27

మద్రాసు రాష్ట్రంలో ఆచార్య వినోబా భావే భూదానోద్యమానికి దానంగా ఇవ్వబడిన గ్రామాల ఆర్థిక విధానాలను సహకార పద్ధతులపై నిర్మించేటందుకు ఏం చేయాయో మద్రాసు ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వానికి రాసింది.

దానం లభించిన భూములలో వ్యవసాయం మొదలయిన పనులను గురించి మద్రాసు వ్యవసాయమంత్రి శ్రీ భక్తవత్సలం ఆచార్య భావేను ప్రశ్నించగా ఆయన ఒరిస్సాప్రభుత్వం నుంచి తెలుసుకోమన్నారు. ఒరిస్సాలో వందలకొలది గ్రామాలు గ్రామదానంలో లభించాయి. అక్కడ వీటిద్వారా ఏమి సాధిస్తున్నారో తెలుసుకోమన్నారు.

విమాన శక్తిలో రష్యా ముందంజ

అమెరికన్ల కంగారు

వాషింగ్టన్, మే 28

వాషింగ్టన్లో, అమితమైన వేగంతో ఎగురగల బాంబర్ విమానాలిప్పుడు సోవియటుకు ఉన్నాయనీ, అమెరికాలోని అన్నింటికన్నా మేలైన జెట్ ఫైటర్ విమానాలు కూడా ఆ వేగాన్నీ, ఆ ఎత్తునూ అందుకోలేకనీ, యూరప్‌లోని అమెరికా విమానస్థావరాధిపతి జనరల్ ఎస్. ఎల్. పాట్రిడ్జ్, సెనేటు సాయుధబలాల ఉపసంఘంలో ప్రసంగిస్తూ తెలిపారు.

(ఫైటర్ విమానాలు బాంబర్ విమానాలకన్నా తేలికయినవి. అంతకన్నా చాల వేగంగా ఎగురగలవి.)

ఈ లోటును పూర్తిచేయడానికి అమెరికాలో ఫైటర్ విమానాలను ఇంకా సమర్థవంతం చేయడానికీ, రాకెట్ ఆయుధాలను అభివృద్ధి చేయడానికీ కృషిసాగుతూందని ఆయన అన్నారు.

"అయితే 1957 లోగా గానీ రష్యన్లు దెబ్బతీస్తే మనల్ని చాల ఇరకాటంలో పెట్టగలుగుతారా"ని అన్నారు.

సోవియట్ జెట్ ఫైటర్ విమానాలకూడా అమెరికన్ ఫైటర్ విమానాలకన్నా మేలైనవే అన్నారు.

అణ్వాయుధాల్లో సోవియట్ ఆధిక్యత

సోవియటులో చాల సమర్థవంతమైన అణుఫిరంగులు, ఇతర అణ్వాయుధాలూ ఉన్నాయనీ, అక్కడి సేనల్ని ఇప్పుడు అధునాతనం చేసి, వాటికి ఈ అణ్వాయుధాలను కూడా సమకూర్చేశారనీ అమెరికన్ సైనిక నిపుణులు అంటున్నారు.

సోవియట్ అణుఫిరంగులలో ఒకటి, 203 మిల్లీమీటర్ల కొలతదని వీరు అంటున్నారు. అది 16 మైళ్ళ దూరానికి గుండును ప్రేల్చగలదట. అమెరికావారివద్ద ఇంతకన్నా బరువైన, పెద్దదయిన అణుఫిరంగి ఉన్నప్పటికీ శక్తిలో దానితో సోవియట్ ఫిరంగి సరితూగగలదట.

రెండువది, 240 మిల్లిమీటర్ల భారీ మోర్టారుఫిరంగి. ఇది ప్రపంచంలో ఇప్పటున్న మోర్టారుఫిరంగు లన్నిటిలోకీ పెద్దదని వీరంటున్నారు.

ఖండాంతరాలకు ఆయుధాలను ప్రయోగించగల రాకెట్ ఆయుధాల విషయంలో కూడా ఇప్పటికి సోవియట్‌దే పైచేయి అని వీరు అంటున్నారు. ఈ అణ్వాయుధాల, తత్తర ఆయుధాల శక్తిని చూచుకొనే సోవియట్ ప్రభుత్వం ఇటీవల తన సైనికుల సంఖ్యను మరికొంత తగ్గించుకోగలిగిందని వీరి వ్యాఖ్యానం.

ఖర్గపూర్ సంఘటనపై లోక్‌సభలో చర్చ

సమ్మెదారులతో సంబంధం లేనివారిపై రైల్వే మంత్రి అభాండాలు

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, మే 28

"ప్రణాళికా కాలంలో సమ్మెచేయడానికి వీలులేదు. సమ్మెలు చేయబోము అని లిఖితపూర్వకంగా ప్రమాణం చేస్తేనేతప్ప ఏ కార్మికసంఘాన్నీ పరిగణించేది లేదు" అనేవి ప్రణాళికా కాలంలో ప్రభుత్వం అనుసరించే కార్మిక విధానానికి మూల సూత్రాలుగా వుండగలవన్నట్లు నేడు లోక్‌సభలో ఖర్గపూర్ పరిస్థితిపై రెండు గంటలసేపు జరిగిన చర్చసందర్భంలో మంత్రుల ప్రసంగాలనుబట్టి వ్యక్తమైంది.

ఖర్గపూర్ సమ్మెపరిస్థితిపై ప్రారంభమైన చర్చ ఆ సమ్మె పరిణామాలనుదాటి ప్రభుత్వ కార్మికవిధానంమీదికీ, వివిధ కార్మికసంఘాలమీదా ప్రభుత్వానికి గల వైఖరిమీదికీ, వివిధ రాజకీయ పక్షాలమీదికీ మళ్ళింది.

ఖర్గపూర్‌లో సమ్మెచేస్తున్న కార్మికులప్పటికే పనిచేయడానికి మిడ్నాపూర్ నుంచి వస్తున్న ఒక రైలులోంచి కొందరు డ్రైవరునూ, ఫైర్‌మన్‌నూ దింపివేసి ఇంజనుమీటనొక్కి విడిచిపెట్టడం వల్ల జరిగిన ప్రమాదాన్ని గురించి చర్చించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఫిరోజ్ గాంధీ లోక్‌సభలో వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదన మేరకు లోక్‌సభలో నేటిసాయంత్రం మూడు గంటలనుంచి ఐదుగంటల వరకూ ఆ దురదృష్టకర సంఘటనపై చర్చ జరిగింది.

శ్రీ ఫిరోజ్ గాంధీ చర్చను ప్రారంభిస్తూ సంఘటనకు కారకులైన కార్మికుల మీద మీరున్న చర్యలన్నింటినీ వెనక్కితీసుకోవాలనికోరారు. కార్మికులపై కసి తీర్చుకోవాలన్నారు. బహిరంగపరచాలన్నారు. ఉమ్మడి జరిమానాల విధించాలన్నారు. అసలు కార్మిక సంఘాన్ని గుర్తించనే కూడదన్నారు.

చర్చమధ్యలో ప్రధాని నెహ్రూ జోక్యం కల్పించుకొని దీర్ఘోపన్యాసం చేశారు. ఆ ఉపన్యాసంతో సిద్ధాంతాల యుద్ధం ప్రారంభమై సమస్య స్వరూపం మారింది.

హింసాచర్యలను ఆయన తీవ్రంగా నిరసించారు. రాళ్ళు రువ్వడంవల్ల గాయపడ్డ పోలీసులపట్ల ఆయన సానుభూతి ప్రకటించారు.

తర్వాత ఆయన కార్మిక సంఘాలు అంటే ఏమిటి? అవెలావుండాలి అన్న విషయాలను గురించి మాట్లాడుతూ అహ్మదాబాదు జవుళి కార్మిక సంఘాన్ని కార్మికసంఘాలవారంతా ఆదర్శంగా పెట్టుకోవాలన్నారు. తగాదా పరిష్కారానికి సంప్రతింపులూ, రాయబారాలూ మన్నుగుప్పడాలన్నీ విఫలమైనవాడు, సమ్మె తప్పనిసరి అయినవాడు మాత్రమే సమ్మెకు దిగాలి అన్నారు.

సమ్మె అనే ఈమధ్య ఆయుధాన్ని కార్మికులకు లేకుండా చేయడం తమ అభిమతం కాదన్నారు. కాగా ఈనాడు సమ్మె అనే మాటకు అర్థమే మారిందన్నారు. ముఖ్యంగా హింసాత్మకంగా జేసే సమ్మెలకు అసలర్థం లేదన్నారు.

అనుద్రిక్తంగా ఆలోచించవలసిన అవసరం

శ్రీ ఆనంద నంబియార్ ప్రసంగిస్తూ, శనివారంనాటి ఖర్గపూర్ సంఘటనకు విచారం వెలిబుచ్చారు. ఏమైనా ఆ పరిస్థితిని అనుద్రిక్తంగా ఆలోచించవలసిందని ఆయన సభవారికి విజ్ఞప్తిచేశారు.

రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ, కార్మికులు సమ్మెకు ముందుగానే సమ్మె ప్రారంభించిన వెంటనేకాని కారణం ఏమీ చెప్పలేదన్నారు. దీనికి శ్రీ నంబియార్ సమాధానం ఇస్తూ ఇలా అన్నారు:

అగ్నేయమండల రైల్వేకార్మిక సంఘ ప్రధానకార్యదర్శి సమ్మె ప్రారంభం అయిన రెండురోజులకు అనగా మే 10 వ తేదీన పారిశ్రామిక వివాదాలచట్టం ప్రకారం ఒక మెమొరాండం సమర్పించారు. తర్వాత మే 20 తేదీన కార్మికసంఘ కార్యవర్గంవారు సమావేశమై తగాదా నంతటినీ వివాద న్యాయస్థానానికి నివేదించాలని రైల్వే అధికారులను కోరుతూ తీర్మానంచేశారు. రైల్వే జనరల్ మేనేజరుకూ, రైల్వేమంత్రికీ ఎన్నోతీర్మానాలనూ, దరఖాస్తులనూ పంపుకొన్నారు. తర్వాత ఆ విషయాన్ని ఇక్కడ ఈ పార్లమెంటులో ప్రస్తావించడానికి నేను ప్రయత్నం చేశాను. నేను స్వయంగా రైల్వే మంత్రిని కలుసుకొని పరిస్థితి చేయిదాటిపోకముందే కార్మికులలోక్కలను గురించి ఆలోచిస్తామని ఒక చిన్న హామీ ఇవ్వండని వేడుకొన్నాను.

శ్రీగురుస్వామి రైల్వేల మంత్రినీ, రైల్వేజనరల్ మేనేజరునూ కలుసుకొని తగాదా పరిష్కారానికి ప్రయత్నాలు చేశారు. ఈ విధంగా కార్మిక సంఘమూ, సంఘ నాయకులూ ఈ తగాదా పరిష్కారానికి సర్వవిధాలా ప్రయత్నాలు చేశారు. కాని ఏం లాభం సమ్మె అలాగ కొనసాగడానికి రైల్వే మంత్రిగారి వైఖరీ, రైల్వే అధికారుల వైఖరే కారణం.

పోలీసుజులుము - రైల్వే పనివారి మీదా, వారి అవాసాలమీదా, వారి భార్యా బిడ్డలమీదా విచక్షణారహితమైన దాడులూ రైల్వే పనివారిలో కటుత్వాన్ని పుట్టించాయి. రైల్వే అధికారులు సృష్టించిన వాతావరణ ఫలితమే ఈ సమ్మెకాని, వారిచేత అంతహాస్యాస్పదంగా ఒకవ్యక్తో లేక వ్యక్తి సముదాయమో సమ్మెచేయించడం, అలాంటి సమ్మెకు పురికొల్పడం సాధ్యమయే పనికాదు. అయినకని ప్రభుత్వం ఈ పరిస్థితినిగురించి విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రసంగం

తర్వాత శ్రీ హీరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ, శనివారం నాటి సంఘటనకు తన విచారాన్ని తెలియపరిచారు. యజమానుల పనుపున కార్మికులలో ప్రవేశించిన గూఢచారులు కివ్వించినందువల్ల సంభవించిన సంఘటనలు కార్మిక ఉద్యమంలో కొత్తేమీ కాదని ఆయన అన్నారు. అందుకని ఈ సంఘటనను గురించి విచారణ జరిపించడం మరీ అవసరం అన్నారు.

కార్మికుల హింసాచర్యల్ని గురించి పిడుగులు కురిసిన మంత్రిగారు పోలీస్ దౌర్జన్యాలను గురించి పల్లెత్తి కూడా మాట్లాడకపోవడం విచిత్రంగా వుందని శ్రీ ముఖర్జీ విమర్శించారు.

మంత్రిగారి వైఖరి ఇలావుంటే కార్మికుల కోర్కెలు తీరడం మాట అటుంచి పరిస్థితికూడా మెరుగు పడదని ఆయన హెచ్చరించారు. ఖర్గపూర్ పరిస్థితిపై విచారణ జరిపించాలని ఆయన సూచించారు.

ఈ పరిస్థితిని గురించి విచారణ జరిపించాలని శ్రీ పి. సి. ఘోష్ (కాంగ్రెస్ బంగాల్) కూడా కోరారు. కార్మికుల మనస్తత్వాన్ని అధికారుల అపార్థం చేసుకోవడం వల్ల చిక్కులేర్పడిన ఉదంతాలనేకం వున్నాయని ఆయన చెప్పారు. కాంగ్రెసు సభ్యులు శ్రీమతి తారకేశ్వరీ సిన్హా కూడా విచారణ జరిపించాలని కోరారు.

చర్చకు రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జవాబిస్తూ, రైల్వే అధికారుల చర్యను గట్టిగా సమర్థించారు. ఈ సమ్మెకు నాయకత్వం వహించిన వారికి కమ్యూనిస్టు అనుకూలభావా లున్నాయన్న దానితో ప్రారంభించి కమ్యూనిస్టుపార్టీనీ, దాని విధానాలనూ విమర్శించడానికి ఆయన దొరకొన్నారు.

కమ్యూనిస్టులు ఎప్పుడూ పరిస్థితిని తప్పుగానే అంచనా వేస్తూవచ్చారనీ, అందుకని ఈ సమ్మెకు కమ్యూనిస్టులే ప్రధాన కారకులనీ ఆయన ఆరోపించారు.

వెంటనే కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ లేచి ఇలా అన్నారు:

ఈ సమ్మె విషయంలో మా వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియపరిచాం. ఆ కార్మిక సంఘంతో మాకెలాంటి సంబంధమూ లేదనికూడ స్పష్టపరిచాం. అయినప్పటికీ మంత్రిగారు కమ్యూనిస్టు పార్టీ ప్రసక్తి లేనడ మెందుకో అర్థం అవడంలేదు. ఈ సమ్మెకు కమ్యూనిస్టులే కారకులని అభాండాలు వేయడంలో అర్థంలేదు.

ఈ సంఘటనతో సంబంధంలేని సంఘాల నాయకులను నిందించడంలో అర్థం ఏమిటి అని శ్రీ హిరేన్ ముఖర్జీ రైల్వేమంత్రిని ప్రశ్నించారు. దీనితో మా కేమీ సంబంధం లేదని మేం స్పష్టంగా ప్రకటించిన తర్వాతకూడా ఇలా అభాండాలు వేయడం ఉచితం కాదన్నారు.

రైల్వేమంత్రి శ్రీ శాస్త్రి మొన్న 31 వ తేదీన లోక్‌సభలో ప్రసంగిస్తూ సమ్మెను దేశద్రోహం విరమిస్తేనేకాని వారి కోర్కెలను పరిశీలించడానికి వీలులేదని ప్రకటించారు. ఇప్పుడు కార్మికులు సమ్మెను విరమించారు. అందుకని ఆయనమనోగతంతో ముందుకు వచ్చారు. కార్మిక సంఘంవారు హింసను ఖండిస్తూ ప్రకటన చేసేవరకూ వారి కోర్కెలను గురించి ఆలోచించేదీలేదని ఇప్పుడు అంటున్నారు.

రష్యా - జపాను దౌత్య సంబంధాలకై చర్చలు

జూలై నెలాఖరున ప్రారంభం కాగలవట

టోకియో, మే 28

సోవియట్-జపాను దౌత్యసంబంధాల విషయమై సంప్రతింపులను జూలై నెలాఖరున తిరిగి ప్రారంభిస్తామని సోవియట్ వాయకులకు మాటయిచ్చినట్లు జపాను వ్యవసాయశాఖా మంత్రి ఇచిరో హోతో తెలిపారు. పసిఫిక్కు మహాసముద్రంలో చేపలుపట్టుకోవడం గురించి సోవియట్‌తో ఇటీవల ఒడంబడిక కుదుర్చుకొనివచ్చినది ఈయనే. ఉభయదేశాలమధ్య దౌత్యసంబంధాలను తిరిగి నెలకొల్పడం గురించి లోగడ లండనులో ప్రారంభమైన సంప్రతింపులు కొంతకాలంగా ఆగిపోయిన విషయం పాఠకులకు తెలిసినదే.

పశ్చిమ జర్మనీ సోవియట్‌లమధ్య శాంతిసంధి లేకపోయినా దౌత్యసంబంధాల విషయమై ఒడంబడిక కుదిరినట్లే జపాను, సోవియట్‌లకు కూడా కుదరడం మంచిదని సోవియట్ ప్రధాని బుల్గానిన్ సూచించినట్లు ఈయన తెలిపారు.

అయితే జూలై నెలాఖరున ప్రారంభమయే సంప్రతింపులకు ముగింపు తేదీ నేమీ నిర్ణయించలేదనీ, సోవియట్‌తో రహస్య ఒడంబడికలేవీ జరగలేదనీ ఆయన అన్నారు.

అంధ్ర సెక్రటేరియట్ సంఘం బాడ్మింటన్ పోటీలు

కర్నూలు, మే 28

ఆంధ్ర సెక్రటేరియట్ సంఘం వారి ఆధ్వర్యాన జరిగిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలలో శ్రీ కె. కేశవరావు, ఎస్. శ్రీనివాసులుగార్లు శ్రీ వి. ఆర్. వీరాస్వామి, పి. పున్నయ్యశాస్త్రిగార్ల మీద గెలుపొందారు.

నాగా ప్రాంతం పరిస్థితులు

అదుపులోకి వచ్చాయని అస్సాం ముఖ్యమంత్రి

కలకత్తా, మే 28

నాగా ప్రాంతంలో పరిస్థితులు అదుపులోకి వచ్చాయనీ, తిరుగుబాటును నడిపిన ఫిజోస్ వర్గాలను త్వరలోనే దేశంనుండి వెళ్లగొట్టేస్తామనీ అస్సాం ముఖ్యమంత్రి విష్ణురామ్ మేధి నేడిక్కడ అన్నారు.

ఫిజోస్ ముఖ్య అనుచరుల్లో ఒకడయిన విల్సన్ మొన్న లొంగిపోవడం, తక్కిన తిరుగుబాటు నాయకుల లొంగుబాటుకు నాందీ వాచకం కాగలదన్నారు.

బొంబాయిలో జరుగనున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తూ ఆయన కలకత్తా వచ్చారు.

ఐదు కోట్ల ఎకరాలు భూదానం సాధించాలి

1957 ఆఖరుకు చేయవలసిన పనిని గురించి శ్రీ జయప్రకాశ్ వివరణ

సర్వోదయపురం, మే 28

1957 ఆఖరు నాటికి భూదానపు కోటాలను పూర్తిచేయగలిగేటట్లు మంచి పట్టుదలతో పనిచెయ్యాలనీ "హృదయాలూ, మనస్సులూ పరిశుద్ధంగా వుంచుకోవాల"నీ నేడు శ్రీ జయప్రకాశనారాయణ సర్వోదయ కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు. దేశం మొత్తంమీద 5 కోట్ల ఎకరాలను సమీకరించేటందుకు ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.

ఆయన ఇంకా ఇల్లా అన్నారు:

"భూదానోద్యమం ఒక కొత్త పరిశోధన. రోజు రోజుకీ ఇది దేశంలో బలపడుతూంది. పూర్ణ విశ్వాసంతో పనిచేస్తే ఒక విప్లవం నిశ్శబ్దంగా అమలు జరిగి పోతుంది.

"ఈ విషయంలో ప్రభుత్వం ఏం చేస్తూందన్నది ప్రశ్నకాదు. ప్రజలు దీనిని ఏలా చూస్తున్నారనే దానిమీద ఈ వుద్యమ విజయం ఆధారపడి వుంటుంది. ప్రజాబలంతోనే భూములు పోగుపడతాయి. వినోబాజీ ఆత్మపాదయాత్రం కొరకై తపస్సుకు పూనుకొన్నారు. ఆయన పనియవు తగ్గించడం ప్రభుత్వం బాధ్యత.

"ప్రభుత్వ భూముల పంపకం తగినంత చురుగ్గా జరగడంలేదు.

"ఏదన్నా ఉద్యమం విజయం పొందడం కార్య ప్రణాళికలమీద ఆధారపడి వుండదు. హృదయ పరిశుద్ధతిమీద ఆధారపడివుంటుందిగాని. అందుచేత మనం హృదయాలను శుద్ధి చేసుకోవాలి.

"భూదానోద్యమాన్ని మించిన భావన నేడు ప్రపంచంలోనే లేదు. ప్రపంచ పరిస్థితులూ, ప్రజల ధోరణులూ దానికి అనుకూలంగా వున్నాయి. బీహార్‌లో ఒక్కసభలో ఏడువేల చిల్లర ఎకరాలు భూదానం లభించింది.

"భూదానోద్యమానికి నగరాలలో ఎవ్వరూ సాయం చెయ్యడంలేదు. మేధావులు ఇంకా వుద్యమంలోకి రాలేదు. పల్లెటూళ్లలో భూములు కలవారికీ, లేనివారికీ మధ్య ద్వేషాలున్నాయి. భూమి లేనివారిని ఎందుకు నిర్మాణపరచరని నన్ను చాలమంది

సంపాదక లేఖలు

కూచిపూడిలో సంగీత, సాహిత్య, నాట్య కళాశాల

మహాశయా,

కూచిపూడి వారి సాంప్రదాయక మలుగు సంగీత, నాట్య, నాటక, యక్షగానములు, కళాప్రాధాన్యము ఎల్లరికీ తెలిసినవే. వాటిని శాస్త్రయుక్తముగా పోషించి, అభివృద్ధిచేయుటకు గాను కూచిపూడిలో ఒక కళాశాలను స్థాపించవలసినదిగా, పండిత ప్రకాండులగు వారలకు జీవనోపాధులు కల్పించి, తద్వారా ఆంధ్ర కళా జ్యోతిని దేదీప్యం చేయవలసిందిగా అనేక పర్యాయములు ఆంధ్రప్రభుత్వంలోని అమాత్యులకు విన్నవించుకొని యున్నాము.

భారతీయ కళాసంప్రదాయాలను పునరుద్ధరించటం, ప్రోత్సహించటం ప్రభుత్వ కర్తవ్యంగా భావిస్తున్నట్టు రాష్ట్రపతి మొదలు మంత్రులవరకు అనేకమంది ప్రసంగించటంకన్నా సంగీత సాహిత్యములు సందునూ మన ప్రజా బాహుళ్యమందుని స్థిరంచవలసిన ఆవశ్యకత ఎంతేనికలదని ప్రధాని నెహ్రూ నుడివి యున్నారు. జాతి సమగ్ర వికాసానికి లలితకళల అభివృద్ధి యెంతైనా అవసరమని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారుకూడా చెప్పియున్నారు.

కాని, మా కూచిపూడివారి కళా పోషణకు ప్రభుత్వం తగుశ్రద్ధ కనపర్చకపోవడం మాత్రం శోచనీయం. కూచిపూడి వారి కళావిభవమునూ, దాని పోషణావశ్యకతనూ ప్రభుత్వం విస్మరింపకగదని మా మనవి.

కళాక్షేత్రమైన కూచిపూడి గ్రామము కృష్ణాజిల్లాలో పెద్దకూడలి. చుట్టుపట్ల నలుబది గ్రామాలకు మధ్యనున్న పెద్ద ప్రయాణ కేంద్రము. ఇచ్చట సంగీత, సాహిత్య, నాట్యకళాశాల నొకదానిని తప్పక సత్వరమే నెలకొల్ప ప్రయత్నము చేయవలసినదిగా ప్రభుత్వాధిపతులను ప్రార్థించుచున్నాము. సర్వేజనాస్సుఖినోభవంతు.

ఇట్లు,
పనుమర్తి శ్రీ వేణుగోపాల కృష్ణశర్మ,
కూచిపూడి, 26-5-56.

తూ. గో. జిల్లా తెలుగు పండితుల ఇక్కట్లు

మహాశయా,

ఆంధ్రరాష్ట్రం వచ్చిన తర్వాత ఆంధ్ర భాషాభోధకులకు ఏ జీతాలు కొంత సహాయము లభింపగలదని కలలు కాంచితిమి. కాని దానికి ఫలితముగ ప్రారంభములోనే రు. 45 లు స్కేలునుండి రు. 40 లు స్కేలుకు దింపడంతోటి అరకవెనుకటి డబ్బు కూడ వసూలుచేసి యున్నారు. అందులో తీసిన వెకనొందుచుండ, నేడు తూర్పుగోదావరిజిల్లా స్థానిక పరిపాలనాశాఖాధ్వర్యమున నడుపబడుచున్న ఉన్నతి విద్యా సంస్థలలో పనిచేయుచున్న తెలుగు పండితులలో "భాషాప్రవీణ" అను ఆంధ్ర విశ్వవిద్యాలయపు "టైటిల్" కలవారందరు అనర్హులని వారిని తొలగించుటకు ఉత్కాపాతంగా ఒక ఉత్తర్వు జారీ చేయబడింది. ఇందులో ఈ టైటిల్ తో సమానమైన "విద్వాన్" అను మద్రాసు విశ్వ విద్యాలయపు టైటిల్ కలవారిని తొలగించలేదు. ఇదంతయు నూడు, ఆంధ్రరాష్ట్రంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారిచ్చిన టైటిల్ పనికిరాదనుట ఆంధ్ర విశ్వవిద్యాలయమునకే తీరని కళంకము.

ఇందు మొదటి టైటిల్ కలవారు హైస్కూళ్ళలో తెలుగుబోధించుటకు అనర్హులనుటలో కారణమే మాకు తెలుపబడలేదు. కొందరు ట్రైనింగుపొందకపోవుటయే హేతువని భావించుచున్నారు. అట్లయిన "విద్వాన్" టైటిల్ పొందినవారికి మాత్రము ఈ శిక్షణ అవసరముండదా? ఇట్లు తొలగించుటలో 7, 8 సంవత్సరములనుండి పనిచేయుచు, 3, 4 ఇంక్రిమెంట్లు పొందినవారినికూడ తొలగించుచున్నారు.

ట్రైనింగు పొందుటకు ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కానివారికి ట్రైనింగు సీటిచ్చుటకు వీలులేదని ప్రభుత్వము వారి నియమము. హైస్కూళ్ళలో తెలుగుభాష బోధించుటకు ఎస్. ఎస్. ఎల్. సి. ఎట్లు ఉపకరించునో బోధపడుటలేదు. వారు అభ్యసించిన విద్యయందలి విజ్ఞానము కన్న ఇందున్న అధికవిజ్ఞానమేమో తెలియుటలేదు. కాన "స్కూలు ఫైనల్" నియమములేక ఏ ట్రైనింగు పొందుటకు ప్రతివానికి అనుజ్ఞను ప్రభుత్వ మివ్వించవలెను.

నేటి ప్రభుత్వము తెనుగుభాషను మొదటి భాషగ గౌరవించుచున్నామని తీయని మాటలు చెప్పి "పిచుకపై బ్రహ్మాస్త్రము" వన్నట్లు వారి నిట్లు కష్టముల పాలుసేయుట ధర్మము కాదని తెలుపుచు, ఇపుడు తొలగించబడిన పండితులకు వారివారి యథాస్థానముల నొసగి వారి సర్వీసు కంటిన్యూ చేయుచు న్యాయము చేయవలసినదని ప్రభుత్వమును కోరుచున్నాను.

ఇట్లు,
బి. రామకృష్ణ దీక్షితులు,
కోరుమిల్లి.

సర్టిఫికేట్లు వాపసు చేయుటలో జాగు

మహాశయా,

మన ఆంధ్రప్రభుత్వముచే అట్టహాసముగ, 1956 లో సర్వీసు కమిషను పోటీ పరీక్షలు నిర్వహింపబడినవి. ఆ పరీక్షలకు కూర్చున్న విద్యార్థులు, కమిషన్‌వారి నిబంధనల ప్రకారం తమ తమ ఒరిజినల్ సర్టిఫికేట్లను జూలై నెలలోనే పంపడమైనది. కాని యిప్పటికి దాదాపు పదినెలలు అయినప్పటికిని వారి ఒరిజినల్ సర్టిఫికేట్లను తిరిగి పంపలేదు.

అవసరమగల విద్యార్థులు తమ సర్టిఫికేట్లను వెంటనే పంపవలసినదని "జవాబు పేలిగ్రాములు", స్టాంపులు పంపుతూయున్నను జవాబులూకూడా ఇవ్వడములేదు. దీనివలన కమిషనువారి వుద్యోగములు దొరకకపోగా నేరే ఆఫీసులలో నైనను వుద్యోగములు కూడ వదులుకొనవలసి వస్తున్నది. ఈ విషయమును ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలయునని కోరుతున్నాను.

ఇట్లు,
సయ్యద్ షుకూర్,
తెనాలి.

భూసంస్కరణల నివేదిక

మహాశయా,

భూ సంస్కరణలకోసం అనేక సమస్యలు పరిశీలించాలని రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు చెప్పినారు. కాని యీ పరిశీలన ఒక్కటన మంత్రివర్గమేనా? ఇతర రాష్ట్రములు కూడా చేయాలా? మంత్రులేనా? ప్రజలు, శాసనసభ్యులు చేయనక్కరలేనా? పరిశీలన, పరిష్కారమాట ఎట్లనున్నా ఏవాడో వారికి అందిన శ్రీ లక్కరాజు సుబ్బారావు కమిటీ నివేదికపైన వారేల ప్రచురించరు? ఇట్లాటివాటిలో "ఆలస్య మమృతం విషం" అను ఆరోగ్యసూత్రి మన అమాత్యవర్యులకు జ్ఞాపకంచేయడం అవసరం.

ఇట్లు,
గుమ్మిడిదల సుబ్బారావు,
అమలాపురం.

శ్రీ రఘుపతిరెడ్డి ప్రభృతుల విడుదల

హైదరాబాద్, మే 26

హైదరాబాద్ సెంట్రల్ జైలులో రాజకీయ ఖైదీలుగా వున్న శ్రీ జి. రఘుపతిరెడ్డి, కె. ముత్యాలు, వి. కొమరయ్యగార్లు బుద్ధజయంతి సందర్భంలో విడుదల అయ్యారు.

కార్మికులకు ఆకస్మిక జబ్బులు

ఆజంజాహి మిల్స్‌లో

వరంగల్, మే 25

స్థానిక ఆజంజాహి మిల్స్‌లో కార్మికులు గత 3, 4 దినాలనుండి అస్థంగాని ఒక జబ్బుతో బాధపడుచున్నారు. కార్మికులు పనిలోనికి ప్రవేశించగానే తీవ్రమైన తలనొప్పి, కాళ్లు, నడుం నొప్పులు ఏర్పడుతున్నాయి. కొందరుస్పృహతప్పిపడిపోతున్నారు. చాలామంది కార్మికులు పనులకు వెళ్ళడంలేదు.

పనిప్రదేశంలో విడుదలచేసే స్టీమ్‌లో యేదో లోపం జరుగుతుండవచ్చునని భావిస్తున్నారు. స్టీము విడిచినప్పుడు దుర్వాసన వ్యాపిస్తున్నదట. కాని యింతవరకు మిల్స్ మేనేజమెంటు వారు యీ పరిస్థితిని సరిదిద్దడానికి కించిత్తుగూడా ప్రయత్నం చేయకుండా వుండటం అందరిని ఆశ్చర్యపరుస్తున్నది.

విశాఖ ఓడరేవు కార్మిక సంఘం ఎన్నికలు

విశాఖపట్నం, మే 27

విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు కార్మికసంఘం ఎన్నికలు ఈ నెల 24, 25, 26 తేదీలలో రహస్యబ్యాలట్ ద్వారా జరిగాయి. ఓట్ల లెక్కింపు నిన్న సాయంత్రం జరిగింది. హార్బరు అధికారులు, ముఖ్యంగా మెకానికల్ డిపార్టుమెంటులోని ఆఫీసర్లు శ్రీ భద్రంగారికి వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పటికీ లాభం లేకపోయింది. యూనియన్ సభ్యులు 1053 గురిలో 829 మంది ఎన్నికలో పాల్గొన్నారు. ఈ క్రిందివిధంగా పోటీచేసిన అభ్యర్థులకు వోట్లు వచ్చాయి.

అధ్యక్షుడు శ్రీ యం. వి. భద్రం 654 ఓట్లు, శ్రీ యం. మల్లికార్జునరావు 175 ఓట్లు; ఉపాధ్యక్షులు (2 స్థానాలు), శ్రీ యం. వీరాస్వామి 607 ఓట్లు, శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ 610 ఓట్లు, శ్రీ రాపేటి రాములు 221 ఓట్లు, శ్రీ బర్రి రాజారావు 170 ఓట్లు. రద్దయిన ఓట్లు 43.

ప్రధాన కార్యదర్శి: శ్రీ యం. భద్రమూర్తిశర్మ 625 ఓట్లు, శ్రీ పి. నూకయ్య రెడ్డి 201 ఓట్లు.

కోశాధికారి: శ్రీ కదిరి తాత 602 ఓట్లు, శ్రీ వై. సింహాగిరిరావు 224 ఓట్లు.

శ్రీ యం. వి. భద్రంగారు అధ్యక్షులుగాను; శ్రీ యం. వీరస్వామి, మహమ్మద్ ఇస్మాయిల్‌గార్లు ఉపాధ్యక్షులుగాను; శ్రీ యం. భద్రమూర్తిశర్మగారు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ కదిరితాతగారు కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు. శ్రీ జె. ఫ్రాన్సిస్ సహాయ కార్యదర్శిగా పోటీలేకుండానే ఎన్నుకోబడ్డారు.

మాట తప్పిన మోటారుయజమాని

నెల్లూరు, మే 25

మద్రాసు రాష్ట్రములోని చెంబట్టుజిల్లా గుడియాతం తాలూకాలో వున్న సుమారు 40 బస్సులకల యజమాని శ్రీ పి. రాజగోపాలనాయుడుగారు ఇటీవల నెల్లూరులోవుండు యు. వి. యస్. కంపెనీలో నెల్లూరు - మద్రాసు రూటులోని రెండు బస్సులను 1 లక్షా 20 వేల రూపాయలకు కొన్నారు. ఆ బస్సులపైన సుమారు 10 సంవత్సరముల నుండి ఉద్యోగంచేసే కార్మికులను తీసివేసి స్వంతవూరైన గుడియాతంలో పనిచేసే కార్మికులను పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే 4 గురు కార్మికులను దించి వేశారు.

ఈయన ఇక్కడ బస్సులు కొన్న పుటినుండి వర్కర్లు పెలవు కావాలంటే బిభిన్న పూర్వకంగా ఎప్పుడు సెలవులు పెట్టి ఎరుగరు. కాని సయ్యద్ ముస్తఫా సాహెబ్ అను కండక్టరు బస్సులో బాధపడి లిరుగ వుద్యోగమునకు పోతే అతనికి డ్యూటీ ఇవ్వలేదు. ఇప్పటికి సుమారు 4 మాసములైనది. అలాగే యల్. వెంకోబరావు అను కండక్టరుకు పై కారణముతోనే డ్యూటీ ఇవ్వలేదు. ఈ సమస్యపై నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ ప్రతినిధులు ఎన్నిరాయబారాలు జరిపినా ఇరువురు కండక్టర్లకు డ్యూటీలు ఇస్తానని వాగ్దానంచేసి ఇంతవరకు ఇవ్వకనే త్రిప్పుతున్నాడు.

జిల్లా మోటారులేబర్ యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ సి. వి. నరసింహం, అధ్యక్షులు శ్రీ యం. అచ్చయ్యగార్లు కలిసి ఇక్కడకు రెండు కండలపైళ్ళ గూడెంలోవున్న గుడియాతానికిపోయి శ్రీ పి. రాజగోపాల్ నాయుడుగారితో సంప్రతించినపైనుకు 4,5 రోజులలో వాళ్లకు తప్పక డ్యూటీలోకి తీసుకొంటానని వాగ్దానము చేశారు. ఇప్పటికి ఈమాట చెప్పి నెలరోజులు కావచ్చినప్పటికి జవాబులేదు. పై ఇద్దరు కండక్టర్లకు డ్యూటీలు ఇవ్వకపోగా ఆ బస్సులపైన పనిచేయు ఇతర వర్కర్లనుకూడా సైట్‌హోల్డ్ పదరాసులో వుండాలని, డ్యూటీలు మద్రాసులోనే మార్చుకోవాలని మగాళ్ళకొత్తవాదన లేవనెత్తుతున్నారు.

పరిశ్రమల యంత్ర ప్రదర్శనం

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, మే 26

చిన్నపరిశ్రమల యంత్రాలపల్లె 25వ తేదీనన్నీ చూపెట్టడానికై ఆంధ్రరాష్ట్ర చిన్న పరిశ్రమల సంఘం వారి ఆధ్వర్యాన నిన్నటి నుండి విజయవాడలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ భవనం ప్రక్క ప్రదర్శనం ప్రారంభమయింది. ఈ నెల 31 వ తేదీవరకు ఈ ప్రదర్శనం వుంటుంది.

కేంద్ర ప్రభుత్వ యాజమాన్యాన వివిధ ప్రాంతాలలోని చిన్నపరిశ్రమలను ప్రోత్సహించే నిమిత్తం, నవీన యంత్రాలతో రెండు సంచార మోటారు వ్యానులు ఏర్పాటు చేయబడ్డాయి. వాటిలో కొయ్య పరిశ్రమ యంత్రాలు, పవర్‌హేమర్, సెంటల్ కటింగుటేలు, డ్రిల్లింగుమిషన్, హ్యాక్ సా మిషన్, పవర్‌ప్రెస్, అక్కు వెల్డింగు సెట్టు, స్ప్రేపెయింటింగు యూనిట్, ఎలక్ట్రో ప్లేటింగు యూనిట్, మొదలైనవి వున్నాయి. ఇవి అన్నీ విద్యుచ్ఛక్తితో నడుస్తున్నాయి.

ఈ యంత్రాలద్వారా జరిగే పనులన్నీ ప్రదర్శిస్తారు. ఆసక్తులవారికి వాటితో పనిచేయడంలో శిక్షణకూడ ఇస్తారు. యంత్రాలు కొనడానికి కేంద్రప్రభుత్వం ఏవిధంగా ఆర్థికసహాయం చేస్తుందో తెలియజేస్తారు.

ఈ ప్రదర్శనాలు జూన్ 1 నుండి 4 వరకు నరసరావుపేటలోను, జూన్ 5 నుండి 8 వరకు ఒంగోలులోను, జూన్ 9 నుండి 12 వరకు కావలిలోను, జూన్ 13 నుండి 16 వరకు నాయుడుపేటలోను ఏర్పాటు చేశారు.

సభలు సమావేశాలు

గన్నవరం రైతుసంఘ కార్యవర్గ సమావేశం వాయిదా

గన్నవరం తాలూకా రైతు సంఘ కార్యవర్గ సమావేశం లోగడ సభ్యులకు తెలియజేసినట్లు జూన్ 1 వ తేదీన జరగదని శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణగారు తెలియజేస్తున్నారు.

ఆంధ్రదేశంలో పంచాయితీ ఎన్నికలు

చెల్లటూరు

తేపల్లెతాలూకా చెల్లటూరుగ్రామ పంచాయితీ ఎన్నికలు 25 వ తేదీన జరిగాయి. 4 వార్డులలో పోటీలేదు. మూలపల్లెవార్డులో పోటీలరిగింది. పల్లపెత్తరందారు, సొసైటీ ప్రసిడెంటు శ్రీ జడ సుబ్బయ్యగారికి, గత పంచాయితీలో సభ్యులుగా వున్న శ్రీ జడ పురుషోత్తంగారికి పోటీ జరిగింది. శ్రీ పురుషోత్తంగారు 34 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పురుషోత్తంగారిని కమ్యూనిస్టుపార్టీ బలపరచింది.

ఈ పంచాయితీలోని 8 స్థానాలకు గాను 7 సీట్లు కమ్యూనిస్టుపార్టీ అభిమానులకు, ఒకటి కాంగ్రెసుకు వచ్చాయి. శ్రీ కొల్లి సత్యనారాయణ, లంకా రామకోటేశ్వరరావు, గుర్రం సూర్యనారాయణ, కొల్లి సత్యనారాయణ, కాట్రగడ్డ వెంకటసుబ్బయ్య, మోటూరు వెంకట్రామయ్య, పెరవలి యిసాక్, జడ పురుషోత్తంగారలు సభ్యులుగా ఎన్నికయ్యారు.

సరసాయపాలెం

బాపట్లతాలూకా నరసాయపాలెం పంచాయితీ ఎన్నికలు యీ నెల 23 వ తారీఖున జరిగాయి. కమ్యూనిస్టుపార్టీ తరఫున యీ దిగువ అభ్యర్థులు పోటీలేకుండానే ఎన్నుకోబడ్డారు.

శ్రీ అమర్నేని వెంకటరత్నం, నుప్పలనేని చినవీరయ్య, కళ్ళం వెంకటేశ్వర్లు, గోవాడ వెంకటేశ్వర్లు, మువ్వా చినవీరయ్య, నక్కా వీరయ్య, దాసి ప్రేమయ్య, గూడపాటి ప్రేమయ్య.

తెన్నేరు

తెన్నేరు గ్రామ పంచాయితీ బోర్డుకు ఈ దిగువ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

శ్రీ యంతులు మైనేని వెంకటరత్నం, గుళ్ళపల్లి శేషగిరిరావు, అట్లూరు రాజగోపాలరావు, దేవినేని నాగయ్య, కిలారు సూర్యనారాయణ, పామర్తి రామారావు, గురివిందపల్లి పిచ్చాయ, ఎం. అభిరాం.

దువ్వ

దువ్వ పంచాయితీ ఎన్నికలలో ఈ క్రింది అభ్యర్థులు విజయం పొందారు.

శ్రీ దాసర్ల సూరయ్య (స్వతంత్ర), ఆలపాటి వెంకన్న (స్వతంత్ర), గిద్దా నరసింహమూర్తి (లేబరు), పులిదిండి కృష్ణయ్య (లేబరు), వేమనబుంద సూర్యనారాయణ (లేబరు), ముసుకట్ల విశ్వనాథం (స్వతంత్ర), రుద్రావీరన్న (స్వతంత్ర), మారం సత్యం (స్వతంత్ర), రాజేపోమరాజు (లేబరు).

వినుకొండ తాలూకాలో పంచాయితీ ఎన్నికలు

జూన్ 3 నుండి కార్యక్రమం

వినుకొండ, మే 26

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకాలో యీ క్రింద ఉదాహరించిన గ్రామాలలో జూన్ 3 వ తేదీ నుండి ఎన్నికలు జరుగుతాయి.

కనుమర్లపూడి జూన్ 3, కొత్తపాలెం 4, శానంపూడి 6, పిచికలపాలెం 7, ఏనుగుపాలెం 8, కొండాయపాలెం 18, చంద్రపురం 19, ఈపూరు 20, అయినవోలు 21, ముక్కామాళ్ళపాడు 25, కొప్పుకొండ 28, బొల్లాపల్లి 30.

బోర్డు అధికారం దుర్వినియోగం

భట్టిప్రోలు, మే 26

తెప్పల్లతాలూకా భట్టిప్రోలు పంచాయితీ మాజీ సభ్యుడు శ్రీ బి. వెంకటేశ్వర్లుగారు ఇలా వ్రాస్తున్నారు:

"మా పంచాయితీ ప్రాంతంలోని మార్కెట్‌లో X రోజు నుండి రెండు కమిషన్ కొట్లు వుంటున్నాయి. కూరకాయల అట్టలు పాటవేయుటలో విపరీతమైన ధరలు పెరుగుతున్నందున ప్రజలు నాల యిబ్బందిపడవలసి వచ్చింది. ఈ విషయం పంచాయితీ బోర్డు గ్రహించి మార్చి 6 వ తేదీన కమిషన్ కొట్లను రద్దుచేసింది. అయినప్పటికీ లోగడ పాటదారులే యిప్పటివరకు పాట పెడుతున్నారు. ఇందులో పంచాయితీ ఆఫీసుకు కూడ లాభాచి ఉన్నట్లు వదంతిగా ఉన్నది. ఈ అక్రమ పాటలను పై అధికారులు X మనించి తగు చర్యతీసుకొంటారని ఆశించుతాను."

తెనాలి మునిసిపల్ ఎన్నికలు

32 సీట్లకు 170 నామినేషన్‌లు

తెనాలి, మే 26

తెనాలి మునిసిపల్ ఎన్నికలలో మొత్తం 28 వార్డులలో గల 32 సీట్లకు 170 నామినేషన్లు దాఖలు చేశారు. 32 సీట్లలో షెడ్యూల్డు కాస్టుకి 1 సీటు, స్త్రీలకు 3 సీట్లు వున్నాయి.

ఈరోజు ఎలక్షన్ ఆఫీసరు మజామ్మిల్ మొహిదీ ఫల్ సేన్ గారు స్క్రూటినీలోపి అన్నీ అంగీకరించారు.

అభ్యంతరాలులేని నామినేషన్‌లు మే 30 న, అభ్యంతరాలువున్న నామినేషన్ జూన్ 4 న ప్రకటిస్తారు. పోలింగు జూన్ 26 న జరుగుతుంది.

నరసరావుపేటలో 20 సీట్లకు 80 నామినేషన్‌లు దాఖలు

నరసరావుపేట, మే 26

నరసరావుపేట మునిసిపాలిటీలో 20 సీట్లకుగాను 80 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. మొత్తం వార్డులు 18.

7 వ వార్డులో డాక్టరు పోపూరి రాధాకృష్ణమూర్తిగారు ఒక్కరే నామినేషన్ దాఖలుచేశారు. పోటీలేదు.

గూడూరులో 16 సీట్లకు 52 నామినేషన్‌లు దాఖలు

గూడూరు, మే 26

గూడూరు మునిసిపాలిటీలో 16 స్థానాలకుగాను 52 మంది నామినేషన్‌లు దాఖలు చేశారు. మొత్తం వార్డులు 13.

ప్రస్తుతం కాన్సిలర్లుగా వున్నవారు 12 మంది ఎన్నికలలో పోటీచేస్తున్నారు.

షెడ్యూల్డ్ కులాల ఉద్యోగాలు

మెడికల్ పరీక్షలు ఉత్తీర్ణులైనా అర్హులులేవు

బిట్రగుంట, మే 21

దక్షిణ రైల్వే విజయవాడ సెక్షనులో సుమారు 6 నెలలక్రితం షెడ్యూల్డ్ కులాల (నాగిన తరగతి) వుద్యోగాలకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో 64 మంది అభ్యర్థులు అన్నిప్రాంతాలవారు ఎన్నికైనారు. ఈ అభ్యర్థులు మెడికల్ పరీక్షలలో ప్యాసైయిప్పటికి దాదాపు 6 నెలలైనా వారికి యింతవరకు అర్హులు పంపలేదు. అభ్యర్థులు అనేక కష్టాలు కోర్చి వుత్తీర్ణులైనప్పటికి వుద్యోగాలు కల్పించలేదు.

కమ్యూనిస్టు పార్టీ నిధి వసూళ్లు

ధర్మవరం తాలూకాలో

ధర్మవరం, మే 26

అనంతపురంజిల్లా ధర్మవరం తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిధికి ఈ క్రింది విరాళాలు వచ్చాయి.

గ్రామాలు	వాగ్దానాలు	వసూళ్లు
వెంకటాపురం	112- 9-0	91- 9-0
పాతగేదగికుంట	62-6-0	54-14-0
పిచ్చిరెడ్డిపల్లి	151-7-0	141-13-0
ఎగువపల్లి	240- 0-0	216-, 8-0
పేపకుంట	133- 0-0	122- 0-0
X గంపల్లి	45-12-0	31- 0-0
కొత్తగేదగికుంట	82- 8-0	73- 0-0
చేమూరు	66- 0-0	48- 0-0
	883-10-0	728-120

ఇవిగాక పిచ్చిరెడ్డి కొట్టాలలో వ్యవసాయకూలీలు కోతలవల్ల పల్లా కోట్రలు పార్టీ నిధికి సమర్పించారు.

నాన్నారు:

"మా పంచాయితీ ప్రాంతంలోని మార్కెట్‌లో X రోజు నుండి రెండు కమిషన్ కొట్లు వుంటున్నాయి. కూరకాయల అట్టలు పాటవేయుటలో విపరీతమైన ధరలు పెరుగుతున్నందున ప్రజలు నాల యిబ్బందిపడవలసి వచ్చింది. ఈ విషయం పంచాయితీ బోర్డు గ్రహించి మార్చి 6 వ తేదీన కమిషన్ కొట్లను రద్దుచేసింది. అయినప్పటికీ లోగడ పాటదారులే యిప్పటివరకు పాట పెడుతున్నారు. ఇందులో పంచాయితీ ఆఫీసుకు కూడ లాభాచి ఉన్నట్లు వదంతిగా ఉన్నది. ఈ అక్రమ పాటలను పై అధికారులు X మనించి తగు చర్యతీసుకొంటారని ఆశించుతాను."

ప్రాథమిక ఉపాధ్యాయుల కోర్కెలు

గుంటూరు, మే 24

గుంటూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ మహాసభవారు ఉపాధ్యాయుల కోర్కెలను తెలియపరుస్తూ యీ క్రింది తీర్మానం చేశారు:

ఉపాధ్యాయుల బిడ్డలకు, వారిపై ఆధారపడిన సోదరీ సోదరులకుకూడా మొదటిఫారంనుండి ఆరవఫారంవరకు పూర్తి ఉచిత విద్యా సౌకర్యం కల్గించాలి. ఈ సౌకర్యాన్నే రిటైర్డు టీచర్ల బిడ్డలకు, చనిపోయిన ఉపాధ్యాయుల బిడ్డలకు వర్తింపచేయాలి. వయోజన విద్యా పాఠశాలలను రద్దుచేసి ఆలోచనను విరమించి, రేడియోలు, సంచార చలనచిత్రాలు ఏర్పరచుట ద్వారా వయోజన పాఠశాలలు జయప్రదంగా జరుగుటకు కృషిచేయాలి. శాసనసభలలోను, స్థానికసంస్థలలోను ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం కల్పించుటకు వీలుగా భారతరాజ్యాంగ చట్టంలోను, లోకల్ బోర్డు ఆక్టులోను తగుమార్పులు చేయాలి.

స్కూళ్ళ డిప్యూటీ యిన్‌స్పెక్టర్లు విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులకు తోడ్పడాలంటే వారిపై నున్న పని భారాన్ని తగ్గించాలి. తనిఖీలు, పరీక్షలు చేయవలసిన స్కూళ్ళ సంఖ్య తగ్గించాలి. ఇతర డిపార్టు మెంటుల్లో తాలూకా అధికారుల కిస్తున్న చేతనాధికారాలివ్వాలి. జిల్లా విద్యాధికారులను డైరెక్టర్లుగా రిక్రూట్ చేయకుండా, సీనియారిటీనిబట్టి డిప్యూటీ యిన్‌స్పెక్టర్లనే డి. యి. ఒ. లుగాతీసుకోవాలి.

ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే లోకల్ బోర్డు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా సర్వీసు విరమణ వయస్సును 60 సంవత్సరములుగా నిర్ణయించాలి. ఉపాధ్యాయుల కాన్పు సెలవును 2 నెలల నుండి 3 నెలలకు పెంచాలి. అన్ని సంస్థల క్రిందనున్న ఉపాధ్యాయులకు ప్రతి నెలా 15 వ తేదీలోగా జీతాలు అందేట్లుఖచ్చితమైన ఏర్పాటుచేయాలి.

బేసిక్ ట్రయినింగు పొందిన ఉపాధ్యాయులు పనిచేయుటకు తగినన్ని బేసిక్ పాఠశాలలులేవు. కాన బేసిక్ టీచర్సు నాన్ బేసిక్ స్కూళ్ళలో ఎడ్జస్టుమెంటుతో అవసరంలేకుండా పనిచేయుటకు ఉత్తర్వు లివ్వాలి.

విద్యాశాఖాధికారులఆఫీసుల్లోను, జిల్లాబోర్డు, మునిసిపల్ ఆఫీసుల్లోను అక్షికేమన్లపై నెలలతరబడి పెండింగు పెట్టకుండా త్వరగా పరిష్కరించు ఏర్పాట్లు చేయాలి. హయ్యరు గ్రేడు ట్రయినింగు పాఠశాలలను రద్దుచేసే కార్యక్రమాన్ని ఆపాలి. మునుపు రద్దుచేసినవానిని పునరుద్ధరించి, విద్యార్థులందరకు స్టయిపెండ్లు ఇవ్వాలి.

ఎయిడెడ్ పాఠశాలల కిస్తున్న నిర్వహణ గ్రాంటును 15% నుండి 25% కు పెంచాలి. ఉపాధ్యాయులమైన వృత్తిపన్నును తొలగించాలి. ఏకారణంపైనైనా ఉపాధ్యాయులను బదిలీ చేశారంటే, దారిభత్యం ఆయా మేనేజిమెంట్లు యివ్వాలి. ఉపాధ్యాయులకు యింటి అద్దెలు, మలేరియా అలవెన్సులు మంజూరు చేయాలి. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఉదయపూట మాత్రమే పాఠశాలలు పనిచేయుటకు ఉత్తర్వులివ్వాలి. ఉపాధ్యాయులకు పెన్షన్, ప్రావిడెంటు ఫండు, యిన్సూరెన్సు సౌకర్యాలను కలిగించాలి.

తరతరాలపార్టీతగాదా పరిష్కారం

కడప డి. యస్. పి. కృషి ఫలితం

కడప, మే 26

కడపజిల్లా సూపరింటెండెంటు శ్రీ ఎ. సత్యనారాయణ చౌదరిగారు ఈ నెల 21, 22 తేదీలలో వీరన్నపట్టుపల్లెకు వెళ్ళి ఆ గ్రామంలో చాలాకాలంనుండి వున్న పార్టీ తగాదాను పరిష్కరించారు. ఆయన ఇరుపార్టీలకుచెందిన వారిని సమావేశపర్చి పుభయులతో సంప్రతించిరాజీచేశారు.

ఇరుపార్టీలవారు తమవద్ద వున్న బ్రాన్ పెన్ స్టెన్ క్రింద ఒక రైఫిల్, ఒక ఎస్. బి. బి. ఎల్. తుపాకి, 2 ఎస్. బి. ఎం. ఎల్. తుపాకులు డి. ఎస్. పికి ఇచ్చివేశారు.

కడపవద్ద దొంగల ముఠా అరెస్టు

కడప, మే 26

కడప పట్టణానికి ఒక మైలు దూరంలోవున్న మరియాపురంలో ఒక పెద్ద దొంగలముఠాను పోలీసు అధికారులు అరెస్టుచేశారు. దొంగలముఠాకు కత్తి పెద్దగురప్ప అనునతడు నాయకుడు. వీరిపై ఇండ్లదోపిడీ నేరం క్రింద కేసుపెట్టారు. 18 లాపత్తా కేసులలో వీరివల్ల గొలికినవి. 4 వేల రూపాయల విలువగల పాత సొత్తులు, విలువైన బట్టలు పట్టుబడ్డాయి.

తాలూకా సొత్తుమీద జరిగిన దొంగతనాలనుగూర్చి రెండు నెలల క్రితం తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఒక విశదమైన రిపోర్టును పై అధికారులకు అందజేసింది.

గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం

గుంటూరు, మే 24

గుంటూరులో ఎ. కొండయ్య పంతులుగారి హాలులో జరిగిన గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ ప్రతినిధుల సమావేశంలో తమ సంఘానికి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ డి. వి. సుబ్బారెడ్డిగారు ప్రెసిడెంటుగాను, శ్రీ డి. రామలింగయ్యగారు వైస్ ప్రెసిడెంటుగాను, శ్రీ జి. రామకృష్ణయ్యగారు సెక్రటరీగాను, శ్రీ ఆర్. రామేశ్వరరావుగారు జాయింటు సెక్రటరీగాను, మరి తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడినారు. ఇందులో ఒకమహిళా స్థానంవున్నది. మరొక ముస్లిం సీటుకు అభ్యర్థిని ఎన్నుకోవాలిసి వుంది.

రేడియో

మే 31 గురు॥

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:

6-50 స్వాగతము;
6-55 ప్రసారవిశేషములు;
7-0 తెలుగున వార్తలు;
7-15 ఉదయసంగీతం;
7-30 మద్రాసు వలె;
8-0 ఆంగ్లమున వార్తలు
1-0 మహిళామండలి;
1-40 హిందీలోవార్తలు
1-50 తెలుగున వార్తలు
2-0 మద్రాసు వలె;
2-10 హిందీ కార్యక్రమం
5-30 వీణ;
5-45 సంగీతశిక్షణ;
6-0 స్థానిక ప్రకటనలు;
6-5 ప్రాంతీయవార్తలు;
6-15 గ్రామస్థులకు;
7-0 తెలుగున వార్తలు;
7-15 గీతావళి:
7-30 నా ప్రస్థాన ఉపన్యాసం - ప్రసంగం శ్రీరంగం శ్రీనివాసరావు
7-45 వ

పంచాయితీలకు తాత్కాలిక అధ్యక్షుని నియామకం

జిల్లా పంచాయితీ ఆఫీసర్లకు అధికారం ఇచ్చినట్లు మంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మే 28

పంచాయితీ సభ్యుల ఎన్నిక జరగగానే, వారిలో ఒకరిని తాత్కాలిక అధ్యక్షుడుగా నియమించడానికి ప్రభుత్వం జిల్లా పంచాయితీ ఆఫీసర్లకు అధికారం ఇచ్చినట్లు స్థానికసంస్థల మంత్రి శ్రీ ఏ. బి. నాగేశ్వరరావు నేడు "విశాలాంధ్ర" విలేఖరికి చెప్పారు.

అయితే, పంచాయితీ ఎన్నికలు జరిగిన ఇన్ని రోజులలోగా నూతనాధ్యక్షుని ఎన్నిక జరిపించాలని కూడా అధికారులకు ఉత్త్వర్వులు పంపుతామని నాగేశ్వరరావుగారు చెప్పారు.

కొత్త పంచాయితీలు ఏర్పాటైన గ్రామాలలో పంచాయితీ సభ్యుల ఎన్నిక తర్వాత వారు కొత్తి అధ్యక్షుని ఎన్నుకునేవరకూ, స్పెషలాఫీసర్ అధ్యక్షుడుగా పనిచేస్తారని మంత్రిగారు చెప్పారు.

ప్రస్తుతి నిబంధనల ప్రకారం పంచాయితీ ఆఫీసరుకు తాత్కాలికాధ్యక్షుని నియమించే అధికారంలేదు. "సాధ్యమైనంత త్వరలో" సభ్యులు నూతన అధ్యక్షుని ఎన్నుకోవాలని మాత్రమేనిబంధనలు నిర్దేశిస్తున్నాయి.

మంత్రిగారింకా ఇలా చెప్పారు: జిల్లా పంచాయితీ ఆఫీసర్లు తాత్కాలిక అధ్యక్షునినియమించడంలో చాల పక్షపాతం చూపుతున్నారని, ఇందులో కొంత రాజకీయాలు కూడా ప్రవేశించాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. ఒక సందర్భంలో ఒకచోట పంచాయితీ ఆఫీసరు తాత్కాలికంగా ఒకపక్షాన్ని అధ్యక్షునిగా నియమించి, ఆ తర్వాత పలుకుబడిగలవారి ఒత్తిడికిలోనై, ఆ ఉత్త్వర్వును రద్దుచేసి, వేరే అధ్యక్షుని నియమించినట్లు నాకు తెలిసింది. అందుచేత తాత్కాలిక అధ్యక్షుని నియమించడంలో పంచాయితీ ఆఫీసరు అనుసరించవలసిన పద్ధతిని, నియమాలను ప్రభుత్వం, లేక స్థానికసంస్థల ఇన్‌స్పెక్టర్ రూపొందించి, అధికారులకు త్వరలో పంపబోతున్నారు.

ఏలూరు మున్సిపల్ ఎన్నికలు

ఏలూరు, మే 28

ఏలూరు మునిసిపల్ కౌన్సిల్‌లో 31 స్థానాలకు 89 నామినేషన్లు దాఖలైనాయి. కాంగ్రెస్‌పార్టీ 27 మంది అభ్యర్థులను నిలబెట్టగా, కమ్యూనిస్టుపార్టీ 15 మంది అభ్యర్థులను నిలబెట్టింది.

రాజోలుతాలూకా గ్రామాలకు విద్యుత్ సరఫరా

కర్నూలు, మే 27

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకాలో క్రింది గ్రామాలలో 996 ఇళ్ళకు, 25 పరిశ్రమలకు, 4 పంపుసెట్లకు ప్రభుత్వం విద్యుచ్ఛక్తిని సరఫరా జేసింది. బలుసుపూడి, సాతవరం, పాలగుమ్మి, కడలి, ములకపల్లి, కూనవరం, చింతలపల్లి, గుడిమెల్లంక, మలికిపురం, మోరి, శృంగవరప్పాడు, పేకిపెట్టిపాలెం. ఇందుకై 16 లక్షల 15 వేలు ఖర్చవుతుందని అంచనా.

సంయుక్త మహారాష్ట్ర వాదుల అరెస్టులు; లాఠీచార్జి

బొంబాయి, మే 28

సభలు, ఊరేగింపులపైనల నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు నేడు బొంబాయిలో వివిధ ప్రాంతాలలో 200 మంది సంయుక్త మహారాష్ట్రవాదులను అరెస్టుచేశారు. వీరిలో 42 మంది స్త్రీలు. ఒక సందర్భంలో శాకూద్వార్ ప్రాంతంలో పోలీసులు లాఠీచార్జి జేశారు.

ఒరిస్సా ప్రథమ ప్రజాశాసన లక్ష్యాలలో నూటికి 95 వంతులు నెరవేరాయని గవర్నర్ శ్రీ కుమారస్వామి రాజా అన్నారు.

మహాత్మాగాంధీ స్మారక చిహ్నం

న్యూఢిల్లీ, మే 28

రాజఘాట్ వద్ద మహాత్మాగాంధీ స్మారకచిహ్నాన్ని పెద్దఎత్తున ఆడంబరంగా నిర్మించే ఉద్దేశంలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో చెప్పారు. ప్రస్తుతం అక్కడున్నదానిని మించి, వేరే స్మారకచిహ్నాన్ని నిర్మించకూడదని భావించామన్నారు.

"స్మారకచిహ్నం అతి నిరాడంబరంగా వుండాలని మా అభిమతం. అంటే పెద్దకట్టడమేమీ వుండరాదు. స్వల్పమైన మార్పులు చేసుకోవచ్చు" అని ప్రధాని తెలిపారు.

గాంధీ సమాధి నమూనాల గురించి ఒక ప్రశ్నకు అంతకుముందు మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, 1956 ఏప్రిల్ 30 వరకు, 59 నమూనాలు ప్రభుత్వాని కందాయన్నారు. నమూనాలు పంపడానికి గడువు జూన్ 30 వరకు పెంచుడిందని, ఆ పైన్లు తీర్పు ఇచ్చిన తర్వాత నమూనాకు తుదిస్వరూపం ఇవ్వబడుతుందని అన్నారు.

కేరళ రాష్ట్రంలో శాసనాధికారం

రాష్ట్రపతికిదఖలపరచే బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 28

తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రానికి సంబంధించిన శాసనాలను చేయడానికి రాష్ట్రపతికి అధికారాన్ని దఖలుపరచే బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది.

తిరువాన్కూర్-కొచ్చిన్ గత మార్చినుండి రాష్ట్రపతి పాలన క్రిందనున్న విషయం పాఠకులకు విదితమే.

కమ్యూనిస్టునాయకుడు శ్రీ గోపాలన్, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ శ్రీకంఠన్ నాయర్, స్వతంత్రసభ్యుడు శ్రీ ఆర్. వేలాయుధన్‌లు బిల్లును తీవ్రంగా ప్రతిఘటించారు.

తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రానికి శాసనాలను చేయడానికి పార్లమెంటుకుగల హక్కులను యీ బిల్లు పూర్తిగా హరించి వేస్తున్నదని శ్రీ గోపాలన్ విమర్శించారు. పార్లమెంటు సమావేశంలో వుండగా యిలాంటి అధికారాన్ని రాష్ట్రపతికి యివ్వడం ప్రజాస్వామ్యానికి తిలోదకాలు యివ్వడమే కాగలదని ఆయనన్నారు.

దేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ బి. యన్. దాతార్ సమాధానం చెపుతూ ఆ రాష్ట్రానికి సంబంధించిన అన్ని శాసనాలు పార్లమెంటుచేయడం సాధ్య పడదన్నారు. పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక సలహాకమిటీ నియమిస్తానని, ఈకమిటీ రాష్ట్రపతికి సలహాలిచ్చే అధికారాన్ని కలిగి వుంటుందని చెప్పారు.

కమిటీలో సభ్యుల సంఖ్య 15 నుండి 21 కి పెంచాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. యమ్. థామస్ ప్రతిపాదించిన సవరణను ప్రభుత్వం ఆమోదించింది.

రాష్ట్రపతి చేసే శాసనాలను మార్చడానికి పార్లమెంటుకు హక్కునిచ్చే మరొక సవరణను సభ వారు ఆమోదించారు.

హాజరైనవారిలో నూటికి 45 మంది ఉత్తీర్ణులు

తిరువాంకూర్ రాష్ట్ర స్కూలుఫైనల్ పరీక్షల్లో

త్రివేంద్రం, మే 28

ఈ నెల డిసెంబరు మార్చిలో జరిగిన యస్. యస్. యల్. సి పరీక్షల్లో తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంలో 22700 మంది విద్యార్థులకు పైగా ప్యాసయ్యారు.

అంటే పరీక్షకు కూర్చున్న విద్యార్థులలో నూటికి దాదాపు 45 మంది ప్యాసయ్యారు. తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంలో 544 హైస్కూళ్ళున్నాయి.

ఖరగ్‌పూర్ సమ్మె విరమణ

కలకత్తా, మే 28

ఇరవై రెండు రోజులుగా సమ్మె చేస్తున్న ఖరగ్‌పూర్ రైల్వేవర్క్‌షాప్, లోకోషెడ్ కార్మికులు 12 వేలమంది నేటి పునియం తమ యూనియన్ నాయకుల సలహా ననుసరించి సమ్మె విరమించి పనిలో ప్రవేశించారు.

శనివారంనాడు జరిగిన సంఘటనల సందర్భంగా ఇంతవరకూ సుమారు వందమందిని అరెస్టు చేశారు.

సమ్మె ప్రాంతంనుంచి కలకత్తా తిరిగి వచ్చిన పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, అక్కడ పరిస్థితి ప్రశాంతంగా వుందని చెప్పారు. కలకత్తా నుంచి పంపబడిన సాయుధ పోలీసులు మాత్రం కొంతకాలంపాటు ఖరగ్‌పూర్‌లో వుంటారన్నారు.

అంతర్జాతీయ కార్మిక మహాసభలో భారత ప్రతినిధివర్గ నాయకునిగా నియమితులైన శ్రీ భక్తవత్సలం జూన్ 1 న జెనీవా వెడుతున్నారు.

చిన్న అల్లర్లను కూడా పోలీసు కాల్పులతో అణచే పద్ధతి

సర్వోదయ కార్యకర్తల సమావేశంలో ఆచార్య వినోబాభావే ఖండన

సర్వోదయపురం, మే 28

దేశంలో జరిగే చిన్నచిన్న అల్లర్లనుకూడా ప్రభుత్వం కాల్పులతోనూ, హింసాకాండతోనూ అణచివేయ ప్రయత్నించడం విచారకరమని ఆచార్య వినోబాభావే నేడిక్కడ సర్వోదయ కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఆచార్యభావే ఈ సభలో వందనిముసాలపాటు ఉపన్యసించారు. భూదానోద్యమంలో పరిపూర్ణమైన విశ్వాసాన్ని ప్రకటిస్తూ, దేశంలోని భూములలో ఆరవవంతును ఒక్క రోజులో పంచిపెట్టడం సాధ్యమన్నారు. భూదానోద్యమానికి విరాళాలు ఇవ్వాలనే వాంఛ ప్రజలలో తనకు ప్రబలంగా కనబడుతోందనీ, బుద్ధజయంతి ఉత్సవాలు ఈ ఉద్యమానికి ప్రోత్సాహం ఇచ్చినవనీ, భూదానం బుద్ధుని బోధనలపై ఆధారపడింది కావడమే అందుకు కారణమని అన్నారు.

అనేకమంది విద్యార్థులు భూదానోద్యమానికి తోడ్పడుతున్నట్టు ఆచార్యభావే పేర్కొన్నారు. భూదానోద్యమ ఆదర్శాలను ప్రచారంచేస్తూ బొంబాయినుండి సర్వోదయ పురం నడిచివచ్చిన 14 మంది యువకులగురించి తెలియజేశారు. ఈ యువకులు దారిలో గ్రామాలలో సభలుపెట్టి, భూదానోద్యమ ప్రాముఖ్యాన్ని గురించి వివరించారని, సుమారు 850 ఎకరాలను భూదానానికి సేకరించారని తెలిపారు.

ప్రజల పైతికస్థాయి పడిపోతున్నదంటూ శ్రీ రాజగోపాలాచారి చెబుతున్న మాటలను తాను అంగీకరించలేనన్నారు. ప్రజలు ఉదారంగా సంపత్తిదానానికి, భూదానానికి విరాళాలు ఇస్తున్నందుచేత, నవ జీవన యుగ ప్రాంభంలో వున్నట్టే భావిస్తున్నామన్నారు.

విద్యార్థులు అల్లరిచిల్లరగా ప్రవర్తించి ప్రచారంతోనూ, వస్త్రవిక్రేతల తొలగింపుతోనూ ఈ ఉద్యమం సమన్వయం చేయబడుతుందన్నారు.

ఆంధ్ర ఉద్యోగుల బిడ్డలకు విద్యా సౌకర్యాలు

హైద్రాబాద్‌లో కల్పించడానికి ఏర్పాట్లు

హైద్రాబాద్, మే 28

అక్టోబరు 1 తర్వాత హైద్రాబాద్ వచ్చే ఆంధ్రప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు స్థానిక స్కూళ్ళలో, కాలేజీలలో ప్రవేశం లభించడంలో కష్టమేమీ వుండదని హైద్రాబాద్ ప్రభుత్వ అధికారి ఒకరు నేడు తెలియజేశారు.

హైద్రాబాద్ వృత్తి కళాశాలల్లో బయటివారికి ప్రవేశం దొరకాలంటే ఆ రాష్ట్రంలో కొంత కాలంపాటు నివసించి వుండాలని ప్రస్తుతం ఒక నిబంధన వుంది. ఈ నిబంధనను అవసరమైన సందర్భాల్లో సడలించవచ్చునని ఆ అధికారి తెలిపారు.

హైద్రాబాద్‌లోని సురాజీ, కన్నడ విద్యార్థులకు ఈ జూలైనుంచి బొంబాయి, మైసూర్ రాష్ట్రాల్లో విద్యా సౌకర్యాలు కల్పించేందుకై, ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు కూడా ఆయన చెప్పుకొచ్చారు. అయితే దీని అర్థం మనవాళ్ళదా, కన్నడ జిల్లాల విద్యార్థులకు హైద్రాబాద్ కళాశాలల్లో సీట్లు ఇవ్వలేరని కాదన్నారు. తమతమ భాషా ప్రాంతాలలో చదువుకోవలసినచో విద్యార్థులకు సహాయ పడ్డానికే ఈ చర్య తీసుకుంటున్నామన్నారు.

గోవధ నిషేధానికి నెహ్రూ హామీ ఇవ్వలేదు

న్యూఢిల్లీ, మే 28

అత్యంత త్వరలోనే దేశమంతటా గోవధను నిషేధించగలమని ప్రధాని మంత్రి భారత సేవక సమాజం అధ్యక్షునికి హామీ యిచ్చారన్నమాట నిజం కానది నేడు లోక్‌సభలో వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ తెలిపారు.

నాగార్జునసాగర డాం నిర్మాణం

రాతితోనా, కాంక్రీటుతోనా?

పరిశీలించేందుకు ముగ్గురు ఇంజనీర్లతో కమిటీ నియామకం

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, మే 28

నాగార్జున సాగర్ ప్రాజెక్టు డామును రాతితోకంటే కాంక్రీటుతో కట్టడం మంచిదని అమెరికన్ సలహాదారుడైన జ్లోకం చేసిన సిఫార్సును పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ముగ్గురు ఇంజనీర్లతో కూడిన ఒక కమిటీని నియమించింది.

ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వీరమాచనేని ప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ తెలియజేశారు.

రాతితోకట్టిన డాము నిలవగలుగుతుందా లేక కొంత కాంక్రీటుతోనూ, మరికొంత రాతితోనూ కట్టవలసి వుంటుందా అనే విషయాన్ని కూడా ఈ కమిటీ పరిశీలించి తన అభిప్రాయాన్ని తెలుపుతుందని మంత్రి చెప్పారు.

కాంక్రీట్‌తోనే డామును నిర్మించాలని నిర్ణయిస్తే విదేశాలనుండి యంత్రాలను, నిపుణులను రప్పించవలసినమాట నిజమేనా అని శ్రీ వీరమాచనేని ప్రసాద్ అడిగిన మరో ప్రశ్నకు మంత్రి జవాబు చెపుతూ, దేనితో కడితే డాము నిలవగలుగుతుందనేదే ముఖ్యమైన విషయమనీ, కమిటీ ఆ విషయాన్ని తేల్చిన తరువాత ఇతర సమస్యలు పరిశీలించబడతాయన్నారు.

శ్రీ యన్. జి. రంగా: కేంద్రం అవసరమైన డబ్బును మంజూరు చేయకపోవడంవలనా, అవసరమైన సిబ్బందిని నియమించకపోవడంవలనా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని ప్రారంభంకాని మాటనిజమేనా?

మంత్రి: కాదు; ఇంకాకొన్ని ప్రాథమిక పనులు పూర్తిచేయవలసి వున్నాయి. ప్రాజెక్టు కోసం కోటీ 11 లక్షల రూపాయలు మంజూరు చేశాం. ఇంకా డబ్బు అవసరమైతే మంజూరు చేయడంలో ఎలాంటి కష్టం వుండదు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్థలంలో కార్మికుల పరిస్థితులను గురించి అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇలా సమాధానం చెప్పారు:

1. కార్మికులకోసం ఒక వెయ్యి యిండ్లను నిర్మించుతున్నారు. (2) ఒక లేబరు ఆఫీసరును నియమించే విషయం పరిశీలనలో వుంది. (3) ఒక సహకార సంఘాన్ని స్థాపించడానికి నిర్ణయమైంది. ఈ విషయమై కోఆపరేటివ్ రిజిస్ట్రార్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి కూడా. (4) త్వరలోనే ఒక మెడికల్ ఆఫీసర్‌ను నియమించబోతున్నారు. (5) త్రాగేందుకు పరిశుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు జరిగాయి.

అక్కడి పరిస్థితులనుగూర్చి మంత్రి తెల్పిన విషయాలపై సభ్యులు మరికొన్ని ప్రశ్నలు అడుగగా పనిపరిస్థితులు అంతబాగా లేనిమాటనిజమేనని ఒప్పుకొన్నారు. కార్మికులకు నిర్మించేయిండ్ల నిర్మాణం ఎప్పటికి పూర్తికాగలదని ప్రశ్నించగా ఎనిమిది మాసాల్లో అని జవాబు చెప్పారు.

భీమా కార్పొరేషన్ బిల్లు

రాజ్యసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 28

లోక్‌సభ ఆమోదించిన జీవితబీమా కార్పొరేషన్ బిల్లును రాజ్యసభలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ ప్రతిపాదించారు. బీమా కంపెనీల ఉద్యోగులను తొలగించాలనేఉద్దేశం ప్రభుత్వానికిలేదని ఆయన అన్నారు. అయితే ఇన్ స్పెక్టర్లు, తెలివితేటలు తమ కర్తవ్యాన్ని చెప్పేచోటుకూడా, వారిని వుంచాలనడం జాతీయకరణకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు.

ఈ బిల్లును సెలెక్టుకమిటీకి నివేదించాలని శ్రీ హెచ్. డి. రాజా ప్రతిపాదించారు. బిల్లులోని కొన్ని ముఖ్యమైన అంశాలను ఇంకా పరిశీలించవలసి వుందన్నారు.

శ్రీ దేశముఖ్ ఇందుకు ఆక్షేపణ తెలిపారు. బిల్లును ఉభయసభల సంయుక్త సంఘానికి పంపాలని తొలుత అనుకున్నామని, అయితే ఈ బిల్లు ఆర్థిక సంబంధమైన బిల్లు కాబట్టి రాజ్యాంగం ప్రకారం సంయుక్త సంఘానికి పంప నీలులేదని నిర్ణయించామని అన్నారు.

ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణమాచారి రావు ఈ ఆక్షేపణను త్రోసిపుచ్చుతూ, ఆర్థిక సంబంధమైనబిల్లులను సెలెక్టు కమిటీకి పంపడంలో లోక్‌సభకు వున్న హక్కులన్నీ రాజ్యసభకు వున్నవన్నారు. నిబంధనల ప్రకారం కూడా, రాజ్యసభ స్వంతంగా సెలెక్టుకమిటీని నేమించుకోవచ్చునన్నారు.

శ్రీ హెచ్. డి. రాజా మాట్లాడుతూ, పోటీ వుంటే తప్ప భీమా వ్యాపారం చెయ్యడం సాధ్యం కాదన్నారు. నష్టపరిహారం క్లాజు చిన్న కంపెనీలకు నష్టం కలిగిస్తుందన్నారు.

శ్రీ పి. యన్. రాజగోపాలనాయుడు మాట్లాడుతూ, భీమా కార్పొరేషన్‌ని సహకార జీవితభీమా కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేషన్ అక్కౌంట్లపై ఆడిటర్ జనరల్ కంట్రోలు వుండాలన్నారు.

శ్రీ యన్. యన్. మజుందార్ (కమ్యూనిస్టు- పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ, జనరల్ భీమాను కూడా జాతీయం చేయడం అవసరమన్నారు. వాటా దార్లకు నష్టపరిహారాన్ని 20 రెట్లనుంచి 10 రెట్లకు తగ్గించాలన్నారు.

బికినీవద్ద మరో హైడ్రోజన్‌బాంబు పేల్చబడిందా?

న్యూయార్కు, మే 28

అమెరికా దక్షిణ పసిఫిక్‌లో వున్న బికినీవద్ద హైడ్రోజన్ బాంబును పేల్చినట్లున్నదని టోకియోలోని కేంద్ర వాతావరణ పరిశోధనశాల ప్రకటించినట్లు రేడియో వార్తలు తెలుపుతున్నాయి.

ఒక వారం క్రితం బికినీలో హైడ్రోజన్ బాంబును పేల్చినప్పుడు కలిగినలాంటి వాయుతరంగాలు ఒత్తిడే ఇప్పుడూ కనిపించిందని పరిశోధనశాల బులిటిన్‌లో వ్రాసినట్లు రేడియో వుదహరించింది.

వాషింగ్టన్‌లోని అణుశక్తి సంఘం వారి వార్తా నిలయ ధృవపరచలేదు.

అమెరికా మొదటి హైడ్రోజన్ బాంబును మే 21 వ తేదీన బికినీమీద ఆకాశంలోంచి పడేసి పేల్చింది. రేపటిదు తర్వాత రెండుగంటలకు కక్కొదుగు ఆకారపు మేఘం 25 మైళ్లు పైకి లేచినట్లు అందనా నేనుండింది.

బికినీవద్ద అమెరికా జరుపుతున్న అణ్వాయుధ పరీక్షలలో గత వారపు రేపటిదు రెండోది.

ప్రధానికీ, నాకూ అభిప్రాయభేదాలు లేవు - పార్ అధ్యక్షుడు

కరాచీ, మే 28

రాజకీయాల్లోనూ, తిత్తిరి సమస్యలోనూ తనకూ ప్రధాని మంత్రి మహమ్మద్ అలీకి అభిప్రాయభేదాలున్నట్లు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలు పూర్తి అసత్యమని పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా ప్రకటించారు.

ఇలాంటి బాధ్యతా రహితమైన వార్తలను, ప్రకటనలను నమ్మవద్దని ఇస్కందర్ మీర్జా పత్రికలకూ, ప్రజలకూ విజ్ఞప్తిచేశారు.

అలిఘర్ యూనివర్శిటీకి సాదీ అరేబియా రాజు విరాళం

మెడికల్ కాలేజీకోసం పదిలక్షల రూపాయలు

న్యూఢిల్లీ, మే 28

అలిఘర్ ముస్లిం యూనివర్శిటీలో నిర్మించబోయే మెడికల్ కాలేజీకి గాను సాదీ అరేబియా రాజు పది లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

ఈవిషయాన్ని ప్రస్తుతం ఆ దేశంలో పర్యటిస్తున్న అలిఘర్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జకీర్ హుస్సేన్ కేబుల్ ద్వారా ఇక్కడికి తెలియజేశారు.

సాదీ అరేబియారాజు ఆహ్వానం మీద డాక్టర్ జకీర్ హుస్సేన్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం ఆదేశంలో పర్యటించడానికి వెళ్లింది.

రాజువాగ్దానం చేసిన పది లక్షల రూపాయల విరాళం భారత ప్రధాన మంత్రికి అందజేయబడుతుందని ఆకేబుల్‌లో వుంది.

సింహళంలో భాషా సమస్య నేడంత ముఖ్యం కాదు

శ్రీ తొండమాన్ ప్రకటన

మద్రాసు, మే 28

అతి ముఖ్యమైన ఆర్థిక సమస్య తెన్నో పరిష్కరింపబడవలసివుండగా సింహళప్రభుత్వం భాషాసమస్యతో కొట్టుమిట్లాడటం విచారకరం అని సింహళ భారతీయ నాయకుడు శ్రీ ఎస్. తొండమాన్ ఇక్కడ అన్నారు.

అంతర్జాతీయ శ్రామికసంస్థ మహాసభకు వెడుతూ శ్రీ తొండమాన్ నేడు మద్రాసు వచ్చారు. ఆయన ఇట్లా అన్నారు.

"ప్రస్తుత పరిస్థితులలో భాషా సమస్య ఎటూ సంతృప్తి పరచేటట్లు పరిష్కరించడం సాధ్యంకాదు. ఆ సమస్యకోసం తాపత్రయ పడడం వట్టి కాలవ్యయం తప్ప వేరుకాదు. ఈ దశలో భాషాసమస్యను తీసుకోవడం వలన ద్వేషాలు పెరుగుతాయి. దేశైక్యత భగ్నం అవుతుంది.

"దీనికి బదులు ప్రభుత్వం దేశాభివృద్ధి కార్యక్రమాలమీద దృష్టిని కేంద్రీకరించడం మంచిది".

చిత్రాల్ రాష్ట్ర సమస్య

భారత పార్లమెంటులో నెహ్రూ ప్రకటనకు పశ్చిమ పాకిస్తాన్ శాసనసభ విరసన

లాహోర్, మే 28

పాకిస్తాన్‌తో చిత్రాల్ రాష్ట్ర విలీనాన్ని భారతప్రభుత్వం గుర్తించలేదని ప్రధానినెహ్రూ శనివారం నాడు పార్లమెంటులో చేసిన ప్రకటనకు "తీవ్రమైన నిరసన" తెలియజేయవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమ పాకిస్తాన్ శాసనసభ నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

చిత్రాల్ పాకిస్తాన్ అంతర్భాగమని, తన భూభాగంపై ఇండియాగాని, మరొక దేశంగాని అతిక్రమణ చేస్తే పాకిస్తాన్ సహించదని ఈ తీర్మానం తెలుపుతోంది.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి తక్షణం తగు చర్యలు తీసుకోవలసిందని కూడా ఈ తీర్మానం పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాలకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించడానికి అసలు నిబంధనల ప్రకారం ఈ శాసనసభకు అధికారం లేదు. అయితే నెహ్రూ ప్రకటనను చర్చించడానికై ఈ నిబంధనలను స్పీకర్ సడలించారు.

సత్యాగ్రహంచేసి భూదాన సంపాదన

సర్వోదయపురం, మే 29

కేరళనుంచి వచ్చిన భూదానోద్యమ కార్యకర్తలు తమ రాష్ట్రంలో భూదానోద్యమాన్ని విజయవంతం చేయడానికై సత్యాగ్రహం చేయడానికై శ్రీ వినోబాభావేను అనుమతి కోరదలిచారు.

కేరళ రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలు భూదానం సంపాదించాలని కోటా నిర్ణయించుకొన్నారు. కాని, నిజంగా పోగుపడ్డది 29 వేల ఎకరాలు మాత్రమే. అసలు అక్కడ భూములే కొరగా వుండడం, భూమిమీద ఆధారపడే ప్రజలు ఎక్కువ వుండడమూ, భూమిహక్కు పద్ధతులోవున్న ప్రత్యేకతా భూదానాలు విరివిగా రాకపోవడానికి కారణం అని భావిస్తున్నారు.

భూదాన ప్రచారాన్ని చాల తీవ్రంగా సాగించేటందుకై కొంత ప్రాంతాన్ని నిర్ణయించుకొని, పనిని కేంద్రీకరించడమూ, ఏదీ పనిచేయకపోతే సత్యాగ్రహం చేసి అయినా భూదానం సంపాదించడమూ కర్తవ్యమని భావిస్తున్నారు.

కేరళ నుంచి వచ్చిన భూదాన కార్యకర్తలు 200 మంది నిన్న రాత్రి సమావేశమై సత్యాగ్రహంద్వారా భూమిల్ని సంపాదించేటందుకు శ్రీ వినోబానుంచి అనుమతి కోరేటందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కేలప్పన్, కేరళలో భూదానోద్యమ సమాచారకర్త శ్రీ ఇ. ఇక్కండవారియర్‌గారు యీ రాయబారవర్గానికి నాయకత్వం వహిస్తారు.

సోవియట్‌నుంచి 20 వేల టన్నుల ఇనుము, ఉక్కు సామగ్రి దిగుమతి

బొంబాయి, మే 28

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రాజెక్టుల కొరకు విదేశాలనుండి వచ్చిన ఇనుము, ఉక్కు యంత్ర సామగ్రితో బొంబాయిరేవుక్రిక్కిరిసిపోయింది. సోవియట్‌నుంచి వచ్చిన 20 వేల టన్నుల ఇనుము ఉక్కు పరికరాలు వీటిలో వున్నాయి.

కూనవరంలో ఆటల పోటీలు

కూనవరం, మే 21

కూనవరం గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యాన యీనెల 15 నుంచి 18 వరకూ ఆటల పోటీలు జరిగినవి. ఈ పోటీల్లో బాడ్మింటను టైనల్స్, వాలీబాల్ పోటీల్లో సత్యం అండ్ పార్టీ భద్రాచలంవారు, బాడ్మింటను డబుల్సులో కళ్యాణ మంటపము టీము భద్రాచలంవారు, చెరుకుదుంపలో సీతారామయ్య పార్టీ దుమ్ముగూడెంవారు గెలిచారు. వాలీబాల్, చెరుకుదుం పోటీలకు రోలింగు షీల్డుల్ని యర్లగడ్డ జవాన్ద్రావం, పిలకా గురవారెడ్డిగార్లు యిచ్చారు.

భారతదేశం రొయ్యలకు అమెరికాలో మంచి గిరాకీఉన్నట్లు తిరుకొచ్చి మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టరు కె. గోపీనాథ్‌పిళ్ళై అన్నారు.

ముఖ్య ప్రకటన

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా చింతలపాడు గ్రామ కాపురస్తులు పుతుంబాకు హనుమయ్య కుమార్తె నరసింహారావు తెలియజేయునదేమనగా, నా కుమార్తె, నా భార్య వానిరెడ్డి నారాయణ కుమార్తెయగు వరమ్మల్ కాంబకున్నూ మధ్యగల తిగాయిదాల వాధారం చేసుకొని నా మామగారైన నారాయణ, వెంకటసుబ్బయ్యలు 20-5-56 తేదీన నన్ను భయపెట్టి వ్రాసియిచ్చుకొన్న కాగితములమీద నన్నూ, మరికొన్ని తెల్ల కాగితములమీద నన్నూ నాచే సంతకములు చేయించుకొనియున్నారు. పై కాగితములమీద ఎవరును, ఎవరిపేరను యిట్టి వ్యవహారములు జరిపినా, అవి చెల్లనేరవని నా మీద వైండ్ గానని, యీ విషయం పోలీసు అధికారులకు కూడ తెలియజేయబడినదనియు, నా ఆస్తులపై యింతవరకు ఎలాంటి లావాదేవీలు లేవనియు తెలియజేయడమైనది.

(సం) పుతుంబాకు నరసింహారావు,
చింతలపాడు, 29—5—56.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాళ్రిగడ్డ రాజగోపాలరావు—ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, లరెంగ్ హౌంపేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంనేని సత్యనారాయణ, కాళ్రిగడ్డ రాజగోపాలరావు.